# నేడు గణేష్ నిమజ్జనం

గాంధీచౌక్ నుంచి శోభాయాత్ర ప్రారంభం

శోభాయాత్రకు హాజరుకానున్న మంత్రి, జిల్లా కలెక్టర్, సి.పి.

గణేష్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు



16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 10, సెప్టెంబర్ 2022 16 పేజీలు







## కమలంతో కనువిప్పు

కలిసి ఉంటే తప్ప కమలాన్ని నిలువరించలేమన్న అభిప్రాయం

కీలక నేతల నుండి క్యాడర్‌కు స్పష్టమైన సంకేతాలు

ఒక బాటగా సాగబోతున్న వామపక్షాలు

• వామపక్షాల నడుమ ఐక్యతారాగం •

2 లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** నోటితో నవ్వులు.. నొసటితో వెక్కిరింపులు.. ఇది ఈ రోజు వరకు ఉభయ కమ్యూనిస్టు పార్టీల నడుమ కొనసాగిన కృత్రిమ బంధం.. అధికార పార్టీల అణచివేతలు ఎలా ఉన్నా ఇన్నాళ్లూ అపోహలతో తమ కళ్లను తామే పొడుచుకున్న కామ్రేళ్లలో కాస్త కనువిప్పు కలిగినట్లు కనిపిస్తోంది. చాపకింద నీరులా విస్తరిస్తున్న కమలం పార్టీ కమ్యూనిస్టులకు కర్తవ్యాన్ని గుర్తుచేసింది. ఉమ్మడి జిల్లాలో బలమైన పునాదులు వేసుకునే దిశగా బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో సోదర పార్టీల ఐక్యత అనివార్యంగా మారింది. ఫలితంగా సీపీఐ(ఎం), సీపీఐ పార్టీలు వేరుకాదన్న రీతిలో కామ్రేడ్లు గొంతులు కలుపుతుండడం వామపక్ష శ్రేణుల్లో ఆశలను చిగురింపజేస్తుంది. గతం ఎలా ఉన్నా ఇక వేసే ప్రతీ అడుగు కలిసే వేద్దామన్న రీతిలో ముఖ్య నేతల నుంచి స్పష్టమైన సంకేతాలు వెలువడుతుండడం ఎర్రజెండాకు శుభ సూచికంగా చెప్పవచ్చు.

## బిజెపి నాయకుడు ఎర్నేని రామారావుపై దాడి



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామారావు

2లో...

ఖమ్మంక్రైం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా కమ్మ మహాజన సంఘం అధ్యక్షులు, బిజెపి నాయకులు ఎర్నేని రామారావుపై దాడి జరిగింది.

## అధికారికి సిమెంట్ సరఫరా.. సిబ్బందికి నగదు అందజేత

2లో...

- అంతా వారే చూసుకుంటారంటున్న వ్యాపారి
- ఇంటిదొంగని ఈశ్వరుడైనా పట్టుకోలేని వైనం
- అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు



16లో...

## జిల్లా అభివృద్ధి 'పువ్వాడ'తోనే జరిగింది

-మంత్రి పువ్వాడను కలిసిన బీమా శ్రీధర్



(మొదటి పేజీ తరువాయి..)

కమ్యూనిస్టుల కంచుకోటగా వెలిగిన ఖమ్మం జిల్లా నుండే కమ్యూనిస్టుల ఐక్యత దిశగా అడుగులు పడుతున్నాయి. మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో వామపక్షాల్లో కూడా మార్పు గోచరిస్తుండగా అందుకు ఖమ్మం వేదికగా మారబోతోంది. అధికార పార్టీల అణచివేతల మాట ఎలా ఉన్నా జిల్లాలో ఉభయ కమ్యూనిస్టులు వారికి వారే ఎక్కువగా నష్టపరుచుకున్న దాఖలాలు అనేకం ఉన్నాయి. ఇరు పార్టీల నడుమ నెలకొన్న వైరుధ్యాలను సొమ్ము చేసుకొని ప్రధాన పార్టీలు లబ్ది పొందుతున్నా గ్రామీణ స్థాయిలో ఇరుపార్టీల నడుమ నెలకొన్న వైరం ఇన్నాళ్ళూ నేతల కాళ్లను కట్టిపడేస్తూ వచ్చింది. అయితే కొత్తగా పుట్టుకొస్తున్న పార్టీలు సైతం అధికారాన్ని అందుకుంటున్న తరుణంలో త్యాగాలే పునాదులుగా ఎదిగిన ఎర్రపార్టీల ఎదుగుదలకు వామపక్షాల నడుమ అనైక్యతే ఆటంకంగా మారింది. ఈ నేపథ్యంలో వామపక్షాల నడుమ ఐక్యత అయ్యే పని కాదని అందరూ భావిస్తున్న క్రమంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు వామపక్షాలను సైతం మార్పు దిశగా అడుగులు వేయిస్తున్నాయి.

## కమలంతో కనువిప్పు

ప్రధానంగా తెలంగాణలో బలపడటానికి బిజేపి సర్వశక్తులూ వడ్డుతుండగా ఇటు ఖమ్మం జిల్లాలోనూ చాపక్రింద నీరులా ఆ పార్టీ విస్తరణ చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రధానంగా బిజేపిని ఆది నుండీ వ్యతిరేకిస్తూ వస్తున్న వామపక్షాలకు ఈ పరిణామాలు మింగుడు పడనివిగా మారిపోయాయి. ఈ నేథ్యంలో అధికార టీఆర్ఎస్ పార్టీ కూడా ఉభయ కమ్యూనిస్టులను ముందు పెట్టే పరిస్థితి కనిపిస్తుండటంతో కామ్రేళ్ళ పాత్ర కీలకంగా మారబోతోంది. మనుగోడులో ఈ స్నేహం చిగు రించగా రానున్న ఎన్నికల నాటికి టీఆర్ఎస్ వామపక్షాలు బిజేపీయే లక్ష్యంగా బేషరతుగా కలిసి పోటీ చేయబోతున్న ఈ తరుణంలో ఇంట గెలిచి రచ్చ గెలిచే యోచనలో ఉన్న సిపిఎం, సిపిఐ పార్టీలు పోరాటాల పురిటిగడ్డ ఖమ్మం నుండే కార్యరంగంలోకి దిగేలా స్నేహగీతం ఆలపిస్తున్నాయి. ముఖ్యంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తమ్మినేని వీరభద్రం కొనసాగుతుం డగా, తాజాగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పదవి కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాకే దక్కడం ఆ పార్టీల నడుమ ఐక్యతకు దోహదపడనున్నాయి. ముఖ్యంగా ఇరు పార్టీల రాష్ట్ర కార్యదర్శులు జిల్లాకు చెందిన వారే కావడం, తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావులు కలిసి చర్చించుకోవడం ద్వారా క్యాడర్‌కు బలమైన సంకేతాలు వెళ్లే అవకాశాలు ఉండటంతో ముం దుగా ఈ దిశగా అడుగులు పడుతున్నట్లు తెలు స్తోంది. ప్రస్తుతం టీఆర్ఎస్, వామపక్షాలకు బిజే పి ఉమ్మడి ప్రత్యర్థి కాగా ఈ పోరాటంలో టీఆర్ఎస్‌కు ఉభయ కమ్యూనిస్టుల సహకారం అనివార్యంగా మారింది. దీంతో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా క్యాడర్‌లో నూతనోత్తేజం నింపడంతో పాటు ఐక్యంగా ముందుకు సాగడం ద్వారా రాజకీ యంగా కూడా లబ్ధి చేకూరుతుందని ఇరుపార్టీలు భావిస్తు న్నాయి. ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీల ప్రాబ ల్యం ఉన్నచోట బిజేపి బలపడే అవకాశాలు పెద్దగా లేకపోవడంతో టీఆర్ఎస్‌కు ఇప్పుడు వామపక్షాలు పెద్ద దిక్కులా కనిపిస్తున్నాయి. ఇలా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకునే దిశగా వామపక్ష నేతల నుండి స్పష్ట మైన సంకేతాలు సైతం వెలువడుతుండటం వామపక్ష ఉద్యమానికి శుభసూచకంగా చెప్పవచ్చు.

# అధికారికి సిమెంట్ సరఫరా.. సిబ్బందికి నగదు అందజేత



చంద్రుగొండ, ప్రభాతవార్త:

గత కొన్ని రోజుల క్రితం సిమెంట్ గోదామా కాదు.. ప్రభుత్వ కార్యాలయమే... అనే శీర్షిక వచ్చిన విషయం పాఠకులకు విధితమే. అందులోనే భాగంగా చంద్రుగొండ ప్రభుత్వ కార్యాలయాల మధ్యలో ఉన్న మరో ప్రభుత్వ కార్యాలయాన్ని సిమెంట్ గోడౌన్‌గా మార్చి కొన్ని నెలలుగా వ్యాపారం కొనసాగిస్తున్న చంద్రుగొండకు చెందిన సత్యసాయి భక్తుడు ఏకంగా బహిరంగ విమర్శలు చేస్తున్నాడు. మండల ముఖ్య అధికారికి అందులో పనిచేస్తున్న సిబ్బందికి అంతా తెలిసే జరుగుతుంది. వారికి తెలియకుండా ఏమీ జరగడం లేదు అంటూ సవాల్ చేస్తున్నాడు. ఆ ముఖ్య అధికారి ఉచితంగా సిమెంట్ సరఫరా చేస్తున్న అలాగే అందులో పనిచేస్తున్న సిబ్బందికి 50 వేలకు పైగా ఆర్థికంగా అందజేశాను... నాకు అంత వారే చూసుకుంటారు... వారి అండదండలు మెండుగా ఉన్నాయి. నాకేంటి భయం అంటూ బహిరంగంగానే వ్యాపారి ప్రజలతో చర్చించడం చూస్తే ఇదంతా మండల ముఖ్య అధికారికి తెలిసే జరుగుతుందని, అందుకేనేమో వెనకట అంటారు... ఇంటి దొంగనైనా ఈశ్వరుడైనా కూడా పట్టుకోలేడు అని. ఇదంతా ఈ ముఖ్య అధికారికి తెలిసే జరుగుతుంది. కాబట్టి ఆ సత్యసాయి భక్తుడు ఇలాంటి వార్తలు ఎన్ని రాసినా నాకు ఏమీ కాదు అంత వారే చూసుకుంటారు నేనే మాత్రం అదే ప్రభుత్వ కార్యాలయంలో సిమెంట్ వ్యాపారం చేస్తానంటూ పలువురితో ఆ వ్యాపారి తెలపడం మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ వ్యాపారికి సహకరిస్తున్న మండల ముఖ్య అధికారులు ఎవరూ.. అలాగే ఆయనకు సహకరిస్తున్న సిబ్బందిపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసేందుకు పలు రాజకీయ నాయకులు ప్రజా సంఘాలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. కలెక్టర్‌కు పభుత్వ కార్యాలయాన్ని ప్రైవేట్ వ్యక్తులకు గోడౌన్‌గా ఇచ్చి వారు నుంచి సిమెంట్ ఉచితంగా తీసుకుంటున్న అధికారిపై అలాగే అదే కార్యా లయంలో డబ్బులు తీసుకొని వ్యాపారికి సహక ‌రిస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోతే మండలంలో మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేట్ వ్యక్తులు వాడుకునే వ్యాపారులు బయటపడనున్నాయా.. ఇలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాజకీయ నాయకులు కోరుతున్నారు.

**– సిబ్బంది డబ్బులు తీసుకొని వ్యాపారికి సహకరిస్తున్నారు : సీపీఎం నాయకుడు రాయి రాజా**



స్థానిక తహసీల్దార్ కా ర్యాలయంలో పని చేస్తున్న సిబ్బంది ఆ వ్యాపారి డబ్బులు తీసుకొని ఆయనకు సహకరిస్తున్నట్లు తె లుస్తుంది. అదే విధంగా మండల ముఖ్య అధికారి సైతం ఆ వ్యాపారి వద్ద నుంచి సిమెంట్ ఉచితంగా తీసుకున్నట్లు సమాచారం. ఇరువురిని గుర్తించి వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆ కార్యా లయం ముందే ధర్నా చేసి ఆ సిమెంట్ వ్యాపారికి సహకరిస్తున్న అధికారి, సిబ్బందిని వెలుగులోకి త్వరలోనే మేమే తీసుకొస్తామని తెలిపారు.

**– అధికారి బయటికి తీయాలి : కాంగ్రెస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బొర్రా సురేష్**



ప్రభుత్వ కార్యాలయాన్ని సిమెంట్ గోడౌన్‌గా ఇచ్చిన సిమెంట్ తీసుకున్న అధికారులు వెంటనే గుర్తించి వెలుగులోకి తీసుకు రావాలని కాంగ్రెస్ మండల కిసాన్ అధ్యక్షుడు సురేష్ డిమాండ్ చేశారు. వారికి ప్రభుత్వం లక్షల రూపాయలు జీతం ఇస్తున్న ఇవి సరిపోక ఇలా ప్రభుత్వ కార్యాలయాన్ని సిమెంట్ గౌడన్‌కు ఇచ్చి సిమెంట్ తీసుకోవడం సిగ్గు చేటన్నారు. అలాంటి అధికారులను గుర్తించి విధులు నుంచి తొలగించాలని కోరుతున్నారు. లేనియెడల నేరుగా జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా ప్రజాకవి కాళోజి జయంతి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని సింగరేణి హైస్కూల్ నందు శుక్రవారం ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని ఘనంగా నిర్వహించారు.తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులూర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ హెచ్ఎం ఆర్ .కల్యాణి, ఉపాధ్యాయులు ఎం.వేణు, హసినా, కృష్ణబాబు, షాహిద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**–తహాశీల్దార్ కార్యాలయంలో...**

మణుగూరు తహాసీల్దార్ కార్యాలయం నందు శుక్రవారం ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని ఘనంగా నిర్వహించారు.తొలుత తహాసీల్ధార్ నాగరాజు కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులూర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వరరావు, ఆర్ఐలు లీలావతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకుడు ఎర్నేని రామారావుపై దాడి

(మొదటి పేజీ తరువాయి..)

కాగా నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే గతంలో టి.ఎన్.జి.ఓస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న రామారావు పదవీ విరమణ అనంతరం ఖమ్మంలోనే స్థిరపడ్డారు. ఈ నేపథ్యంలో ఖమ్మం రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. అయితే ఇటీవల ఎప్పుడు ఏకగ్రీవంగా జరిగే ఖమ్మం కమ్మ మహాజన సంఘం ఎన్నికల్లో పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలోనే రామారావు ఎన్నికల్లో పోటీచేసి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. కాగా శుక్రవారం ఖమ్మం కమ్మ మహాజన సంఘం కార్యాలయంలో రామారావు పనిచేస్తుండగా అక్కడ చిన్న వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో అక్కడ ఉన్న కొందరు వ్యక్తులు రామారావుపై దాడి చేసి తీవ్రంగా కొట్టారు. దీంతో రామారావు తీవ్రంగా గాయపడ్డారు. అక్కడ ఉన్న రామారావు అనుచరులు అతనిని చికిత్స నిమిత్తం వెంటనే ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం ఇరు వర్గాలు నగరంలోని త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమ్మె విజయవంతం

**మణుగూరు ఏరియా జేఏసీ నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శుక్రవారం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమ్మె విజయవంతమైందని జేఏసీ నాయకులు తెలిపారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీ అంబేద్కర్ పార్కు వద్ద వారు మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన సమ్మెలో అన్ని విభాగాల్లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారని, ఇప్పటికైన యాజమాన్యం సమస్యలు పరిష్కరించి సమ్మె నివారించాలని వారు డిమాండ్ చేశారు. తొలుత అంబేద్కర్ పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా జీఎం కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, గద్దల నాగేవ్వరరావు, ఆర్ మధుసుదన్‌రెడ్డి, ఆవుల నాగరాజు, వెలగపల్లి జాన్, జి. నాగేవ్వరరావు, మంగీలాల్, గౌస్, నర్సింహారావు, భద్రం, అశోక్, జానయ్య, రవి, మాధవరావు, సంజీవ్, వెంకటేశ్వర్లు, రాజు, రాజేష్ పెద్ద ఎత్తున కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో ప్రమోషన్లు, బదిలీలు ప్రక్రీయ నిర్వహించాలి

**టీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శంకర్**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09ః

రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రీయను నిర్వహించాలని టీఎస్ టీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భుక్యా శంకర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటికైన ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టకుంటే తమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీటీఎఫ్ నాయకులు భూక్య రవికుమార్, కిషన్, రాము, మధుకర్, సురేష్, రాందాస్, హథిరాం, సుధాకర్, వస్రామ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీసీవోఏ క్లబ్ ఆవరణంలో వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏరియా జీఎం జీ. వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు, ఏరియా ఎస్వోటూ జీఎం డి. లలిత్‌కుమార్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు, ఏజీఎం(సివిల్) డి. వెంకటేశ్వర్లు, డీజీఎం(ఈఅండ్ఎం) ఎం. నర్సిరెడ్డి, డాక్టర్ శేషగిరిరావు, టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు డి. వీరభద్రయ్య, కాపా శివాజీ, ఆయా యూనియన్ల నాయకులు, ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకవర్ధని పాఠశాల భవనం సురక్షితమేనా..?

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:



మండలంలోని ప్రశాంత్‌నగర్ పంచాయతీలో ఉన్నటువంటి వివేకవర్ధని స్కూల్ భవనం అత్యంత ప్రమాదకరంగా ఉన్నా అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇంచార్జి నరాల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో విస్తారంగా కురిసిన వర్షాలకు మొర్రేడేవాగు ప్రవాహానికి భవనంలోకి కొంత భాగం కొట్టుకుపోయిందని, అదృష్టవశాత్తు ఆ సమయంలో పాఠశాల సిబ్బంది చురుగ్గా వ్యవహరించి సుమారు40 మంది పిల్లలను వాగులో కొట్టుకుపోకుండా కాపాడారన్నారు. ఆ భవనం వెనుక భాగం పునాధుల కింద చాలా వరకు మట్టి కొట్టుకొని పోయిందని, ప్రస్తుతం శ్రీ వివేకవర్ధని యాజమాన్యం మట్టి తొలిర కట్టలాగా చేసినా అనుకొని పరిస్థితుల్లో వాగు మరోసారి ఉగ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని, వెంటనే చర్యలు తీసుకోవాలని, పాఠశాలను మూసివేయించాలని కోరారు. లేకపోతే వైఎస్ఆర్‌టీపా ఆధ్వర్యంలో సంబంధిత శాఖల కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శన చేస్తామని హెచ్చరించారు.

## ఇళ్లల్లోకి చేరిన వరదనీరు

పాల్వంచ, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:



పాల్వంచ మున్సిపాలిటీలో శుక్రవారం మధ్యాహ్నం అతిభారీ వర్షం కురిసింది. దీంతో మున్సిపాలిటీలోని శివనగర్‌లో ఇళ్లల్లోకి భారీగా వరద నీరు చేరింది. ఎడతెరిపి లేకుండా వర్షం కురియడంతో ఎగువ ప్రాంతాల నుంచి వరదనీరు భారీగా రావడంతో ఇళ్లల్లోకి మోకాళ్లలోతు నీరు చేరింది. దీంతో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇంట్లో చేరిన నీటిని బయటికి తీసేప్రయత్నం చేశారు.

## వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల సూచనలు పాటించాలి

**-ఎస్సై సంతోష్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



భద్రాచలంలో గణేష్ నిమజ్జనంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుండి సైతం వినాయక విగ్రహాలను భక్తులు నిమజ్జనం కోసం భద్రాచలం తీసుకుని వస్తారు కావున బూర్గం పహాడ్ మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం కోసం భద్రాచలం వెళ్ళే సమయంలో ప్రధాన రహదారులు, నేషనల్ హైవేపై ఊరేగింపుగా వెళ్ళకూడదని ఎస్సై పీ.సంతోష్ అన్నారు. అదేవిధంగా డీజేలు పెట్టి డ్యాన్స్‌లు వేయకూడదని, పోలీసు శాఖ నిబంధనల మేరకు కమిటీలు నిమజ్జనం వేడుకలను చేసుకోవాలని ఆయన సూచించారు. అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవబడునని హెచ్చరించారు. ఉత్సవ కమిటీ వారు ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన వేడుకలు ముగించుకుని తిరిగి ఇంటికి క్షేమంగా చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా జాగ్రత్తలను పాటించి పోలీసు వారికి సహకరించాలని కోరారు.

## తొలిమెట్టుపై మానిటరింగ్ బృందం పరిశీలన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వివిధ ప్రాథమిక పాఠశాలలో ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమంపై మానిటరింగ్ బృందం గురువారం మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి పరిశీలించింది. మండల నోడల్ అధికారి కే.వీ.కాంతారావు ఆధ్వర్యంలో ఈ బృందం ఎంపీయుపీఎస్ చిన్నబండిరేవు, ఎంపీపీఎస్ సీతానగరం, ఎంపీపీఎస్ గోవిందాపురం, తదితర పాఠశాలలను సందర్శించి విద్యార్థుల యొక్క ప్రగతిని పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధించు తరగతిల యొక్క పీరియడ్ ప్లాన్, పాఠ్యాంశ ప్రణాళికలు, వార్షిక ప్రణాళికలు తదితర అంశాలపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల హెచ్ఎం మేరీశ్రీ, రిసోర్స్ పర్సన్ ఏ.జే.ప్రభాకర్, వీ.శ్రీనివాస్, ఎస్.ఎన్.వీ.అరుణకుమారి, సీఆర్‌పీ లక్ష్మి, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైలు డీకొని దళితబంధు గొర్రెలు మృతి

చింతకాని, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పాతర్లపాడు 113గేట్ సమీపంలో రైలు డీకొని దళిత బంధం గొర్రెలు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు పాతర్లపాడు గ్రామానికి చెందిన దారిల్లి సుందర్‌రావుకు ఇటీవలే ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం ద్వారా అతనికి ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేశారు. అట్టి గొర్రెలను మేత మెపుటకు పొలంలో గ్రామ శివారులో రైల్వే ట్రాక్ పక్కన మేపుతుండగా ఈ ప్రమాద సంఘటన చోటు చేసుకుందనివారు తెలిపారు. రైలు ఢీకొని గొర్రెలు మృతి చెందిన సంఘటన తెలిసిన ఎంపీడీవో తేళ్ళూరి శ్రీనివాసరావు, సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య, సంఘటన స్థలానికి పరిశీలించి ప్రమాదం జరిగిన విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు.

## నర్సాపురంలో సామూహిక శ్రీమంతాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆద్వర్యంలో నర్సాపురం సెక్టారు పరిధిలో గల గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలను నిర్వహించారు. నర్సాపురం గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు, సావిత్రి, మణి, మాట్లాడుతూ .. గర్భిణీలు, బాలింతలు, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. పోషకాహారం మాసోత్సవాల సందర్భంగా ఈ శ్రీమంతాలు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తయారుచేసి స్టాల్స్‌ను ఏర్పాటు చేసి బాలింతలకు, గర్భిణీలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పూర్ణ, నర్సాపురం సెక్టార్‌లో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## బాలిక అదృశ్యం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని సుందరయ్యనగర్ కాలనీకి చెందిన బండి వెంకటేశ్వరరావు, లత దంపతుల 17 సంవత్సరాల వయస్సు గల కుమార్తె బండి లావణ్య డిగ్రీ చదువుతుంది. కాగా గురువారం రాత్రి సమయంలో వారి కాలనీలోని వినాయకుడి మండపం వద్దకు వెళ్ళి వస్తానని రాకపోవడంతో బండి లావణ్య తల్లిదండ్రులు, వారి కాలనీలో చుట్టుపక్కల ప్రాంతాలలో వెతిక సాగారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో స్థానిక పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వినాయక ఊరేగింపులో అపశృతి

**-లారీ ఢీకొని బీహార్ వాసి మృతి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గురువారం అర్ధరాత్రి సమయంలో జరిగిన వినాయక ఊరేగింపులో అపశృతి చోటుచేసుకుంది. ఊరేగింపులో పాల్గొన్న యువకుడు ప్రమాదవశాత్తు మృత్యువాత పడ్డారు. స్థానికంగా ఉండే ఓ మిల్లులో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన రమేష్ మహంజీ (29) గువారం రాత్రి వినాయకుని ఊరేగింపు పాల్గొని డాన్సులు వేస్తుండగా పాల్వంచ వైపు వెళ్తున్న లారీ కింద పడి మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. సంఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారంఅందించగా సమాచారం తెలుసుకున్న బూర్గంపహాడ్ ఎస్సై సంతోష్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెరాస నాయకుడు మట్టా రాముడు మృతి

**-నివాళులు అర్పించిన తెరాస నాయకులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పాత మారేడుబాక గ్రామానికి చెందిన మట్టా రాముడు (35) అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. మృతదేహాన్ని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నెం సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు సందర్శించి మృతదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పాత మారేడుబాక గ్రామశాఖ అధ్యక్షుడిగా టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు రాముడు అని కొనియాడారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని, ఈ సందర్భంగా వారి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తునికి కామేశ్వరరావు, మోతుకూరి శ్రీకాంత్, పొడియం సుబ్బారావు, మునేంద్ర, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతానికి గురై లారీ క్లీనర్ మృతి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

విద్యుత్‌ఘాతానికి గురై లారీ క్లీనర్ మృతిచెందిన సంఘటన శుక్రవారం పట్టణంలో చోటు చేసుకుంది. రాజస్థాన్ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి మార్బుల్ లోడ్‌తో వెళ్తున్న లారీ స్థానిక కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీ సమీపంలో డ్రైవర్ లారీని నిలపడం జరిగింది. ఈ క్రమంలో రాజస్తాన్‌కు చెందిన లారీక్లీనర్ హేమరాజ్ లారీపై గల చెట్టుకొమ్మలను తొలగించే ప్రయత్నంలో 11కెవి విద్యుత్‌వైర్‌లకు తాకడంతో విద్యుత్‌ఘాతానికి గురై కిందపడ్డాడు. వెంటనే అతన్ని చిట్టితల్లి అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అతను పరిస్థితి విషమించి మరణించడం జరిగింది.




# పెన్షన్ లబ్ధిదారులకు ఐడీ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే వీరయ్య




*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్‌హాల్ నందు నిర్వహించిన నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి డా.తెల్లం వెంకట్రావు కలిసి శుక్రవారం లబ్దిదారులకు ఆసరా పెన్షన్ ఐడీ కార్డులను అందజేశారు. భద్రాచలం 850,చర్ల 986, దుమ్ముగూడెం 1556, మూడు మండలాల నుండి 3392 మందిని అర్హులుగా గుర్తించిందని ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్‌కు అర్హులుగా గుర్తించిన వారికే ఈ రోజు టిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు గద్దెనెక్కి ఇన్ని సంవత్సరాలకు లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు చేశారని, లబ్ధిదారులందరికి పూర్తిస్థాయిలో ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయకపోవడం దుర్మార్గమని, అర్హులైన వారందరికి పెన్షన్ ఇవ్వాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ అదికారులు, ఏడిఆర్‌డిఏ సుబ్రహ్మణ్యం, స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారి వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడగం శ్రీనివాస్, బోగాల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్, పట్టణ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం మండల అధ్యక్షులు అరికెల్ల తిరుపతిరావు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## టిఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో కాళోజికు ఘననివాళి

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*



టిఎన్‌జీవోస్ ప్రెసిడెంట్, ట్రెజరర్ డెక్క నరసింహారావు, పడిగ నరసింహారావుల ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు 108వ జయంతిని శుక్రవారం టిఎన్‌జీవోస్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కాళోజి తెలంగాణ ప్రతి ఉద్యమ ప్రతిధ్వని అని, అందుకే అతన్ని ప్రజాకవిగా పరిగణిస్తారని, తెలంగాణ వైతాలికుడని, ప్రతిక్షణం తెలంగాణ యాస భాష అభివృద్ధికి తోడ్పడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ డిపార్టుమెంట్ జిల్లా అధ్యక్షులు గద్దల నరసింహారావు, కార్యవర్గ సభ్యులు గోసుల గాంధీ, సభ్యులు అంజిబాబు, వెంకటరమణ, ఈశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ అంబేద్కర్ కాలనీలో మహాఅన్నదానం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లోని అంబేద్కర్ కాలనీలో వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బూర్గంపహాడ్ అంబేద్కర్ కాలనీకి చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి కేసుపాక పుల్లయ్య, నాగలక్ష్మి దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూలజు నిర్వహించారు. సుమారు 350 మంది భక్తజనం వినాయక మండపంలో భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వహకులు కేసుపాక సాయిసాగర్, కేసుపాక రాము, అలవాల దుర్గాప్రసాద్, కేసుపాక రాజేష్, కాంపాటి ఉమామహేశ్వరరావు, పండు, గోడ్ల వెంకీ, తోకల సారయ్య, తోకల సతీష్ పాల్గొన్నారు.



## నిర్దేశించిన ప్రదేశాల్లోనే నిమజ్జనం చేయాలి

### సీ.ఐ దోమల రమేష్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



వినాయక నిమజ్జనం సందర్భంగా పోలీసులు సూచించిన సూచనలను భక్తులు తప్పకుండా పాటించాలని దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ నిమజ్జనానికి వెళ్ళే భక్తులు డీ.జే వాడరాదని, డీ.జే వాడిన యెడల సీజ్ చేయబడతాయని, మద్యం తాగి విగ్రహాల వెంట రావద్దని, నిర్దేశించిన ప్రదేశాలలోనే నిమజ్జనం చేయాలని, గణేష్ నిమజ్జన కార్యక్రమానికి చిన్నపిల్లలను తీసుకువెళ్ళవద్దని, ఎటువంటి ఘర్షణలు పెట్టుకోకుండా ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తిచేసుకోవాలని, నిబందనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుమ్ముగూడెం సీ.ఐ హెచ్చరించారు.

## విఆర్ఏల న్యాయమైన కోరికలు పరిష్కరించాలి -కాంగ్రెస్

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో విఆర్ఏ -జేఏసీ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెతో శుక్రవారం 47వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటనారాయణ శిభిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 47 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న 26 మంది విఆర్ఏల ప్రాణాలు కోల్పోయిన కేసిఆర్ ప్రభుత్వం చెలించకపోవడం దారణమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన విఆర్ఏలకు పే - స్కేల్ జీవోను విడుదల చేసిన వెంటనే అమలు పరచాలన్నారు. విఆర్ఏల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భాగి వెంకటరావు, శ్రీకాంత్, కిరణ్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం ఇంటర్ జిల్లా విద్యాశాఖ అధికారిని బి.సులోచనరాణి ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలో 2022 -2023 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో నిర్వహించిన సమీక్షలో ప్రవేశాల సంఖ్యను వేగంగా పెంచాలని ఆదేశించారు. కళాశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్ధులతో ముఖాముఖిలో విద్యార్ధులను అభ్యసన సామర్ధ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కళాశాలలకు క్రమం తప్పకుండా హాజరై కళాశాల సౌకర్యాలను ఉపయోగించుకుని, ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్ధులకు సూచించారు. అనంతరం కాళోజీ 106వ జయంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్ధులు పాల్గొన్నారు.



## గణేష్ లయన్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలంలోని గాంధీనగర్ గణేష్ లయన్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమ్రాన్ని టిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచంద్రరావు, సారపాకటౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము, లక్ష్మీచైతన్యరెడ్డి, కమిటీ మెంబర్లు బి.క్రిష్ణ, బి.బాలకృష్ణ, బి.చందు, ఎం.శేఖర్, బి.శివ, కే.అజీత్, బి.పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి

### -22వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలంలో గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్ పరిహారం అందించాలని, లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 22వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం సీపీయం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, నాయకులు రాయల వెంకటేశ్వర్లు, భయ్యా రాము, పాండవుల రామనాథం, కందకూరి నాగేశ్వరరావు, కొమర్రాజు సత్యనారాయణ, బర్ల తిరుపతిరావు, కత్రి ప్రతాప్, నిమ్మల అప్పారావు దీక్షల్లో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈ నెల 12వ తేదీన తలపెట్టిన ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని అఖిలపక్ష రాజకీయ పార్టీలు, కులసంఘాలు, అసంఘటితరంగా కార్మికులు వ్యవసాయ ఆధారిత కార్మికులు, గ్రామపెద్దలు మహిళాసంఘాలు సహకారంతో నిరంతరాయంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని గుర్తు చేశారు. బూర్గంపహాడ్ మండలం భవిష్యత్తుకు సంబంధించిన సమస్యను కేంద్రం తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి సమస్య పరిష్కార దీశగా చర్యలు చేపట్టాలని, తదనుగుణంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఉద్ఘాటించారు. దీక్ష శిభిరాన్ని సంఘీభావం ప్రకటించిన వారిలో కాంగ్రెస్ మండల నాయకులు చల్లా వెంకటనారాయణ, బాగే వెంకట్రావు, మందా నాగరాజు, గ్రామపెద్దలు శాంకూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దామర శ్రీను, కుంజా వెంకటరమణ, ఎస్కే గౌస్యభేగం, మహిసాక్షి రామసీత తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు



*ఎర్రుపాలెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :*
ఎర్రుపాలెం టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం ఎర్రుపాలెం మండలానికి చెందిన వివిధ గ్రామాల రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్ సిఫారసుతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు చొరవతో మంజూరైన రూ. 6,75,000 లక్షలు విలువచేసే 19చెక్కులను నేరుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీనవోలు గ్రామంలో వినాయకుని వద్ద ఏర్పాటు చేసినటువంటి అన్నదానంకు ముఖ్య అతిథిగాహాజరై అన్నదానం ప్రారంబించారు.మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల పార్టీ అద్యక్షలు పంబి సాంబశివరావు, కార్యదర్శియన్నం శ్రీనివాస్‌రెడ్డి, మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ వీలం కవిత, వైసీసీ సూరనేని రామకోటేశ్వర, సర్పంచ్ అప్పారావు, సర్పంచ్ పురుషోత్తం,రాజు, సర్పంచ్ కోట శ్రీనివాసరావు, సర్పంచ్ జంగా పుల్లారెడ్డి సర్పంచ్ ఎర్రమల భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ పెరుగు రామకృష్ణ,ఎంపీటీసీలు షేక్ మస్తాన్‌వలి, సగ్గుర్తి కిషోర్‌బాబు, కుడుముల మల్లికార్జున్‌రెడ్డి, సొసైటీ చైర్మన్లు శీలం అక్కిరెడ్డి, కుడుముల మధు సూదన్‌రెడ్డి, అనుమోలు సాంబశివరావు, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యురాలు రామిశెట్టి సుజాత, మండల కమిటీ సభ్యులు కాలసాని వెంకటనారాయణ, కాశబోయిన కాలేశ్వరరావు, మాజీ సర్పంచ్ కామిశెట్టి పవన్‌కుమార్, గుర్రాల పుల్లారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పొట్టపింజర చిట్టిబాబు, దేవరకొండ రవి, మండల కమిటీ సభ్యులు షేక్ హుస్సెన్, బీసీ సెల్ నాయకులు కత్తి నాగేశ్వరరావు, మెరుగుమల్ల కృష్ణారావు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ హుస్సెన్, ఎర్రుపాలెం టౌన్ పార్టీ అద్యక్షులు చిన్నరాము, ఎర్రుపాలెం ఆలయ కమిటీ చైర్మన్ పాలశెట్టి తిరుపతిరావు, మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి, మహిళా మండల సభ్యులు శీలం ఉమా మహేశ్వరి, ఎస్సీ సెల్ నాయకఉలు ఇనపనూరి భాస్కర్, మండల మాజీ కార్యదర్శి బుర్ర వెంకటనారాయణ, మండల యువజన నాయకుడు కొద్దిపాటి సాంబశివరావు, బుడిగెల్లి ప్రకాష్‌రావు, మండలంలోని ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాకవి కాళోజి నారాయణరావు 108 జయంతి

*బోనకల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :*



ప్రజాకవి కాలోజీ నారాయణరావు 108 జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల బోనకల్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆద్వర్యంలో తెలంగాణ బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ అద్యక్షత వహించారు. కళాశాల అద్యాపకులు జె జోనాథన్‌బాబు మాట్లాడుతూ.... తెలంగాణ కోసం తెలంగాణ హక్కుల కోసం నిక్కచ్చిగా పోరాడిన మహా వ్యక్తి కాళోజి అని ప్రజల గొడవను తన గొడవగా తీసుకొని నా గొడవ పేరుతో అద్భుతమైన రచనలు చేశారని కొనియాడారు. చరిత్ర అద్యాపకులు అంతోటి తిరుపతిరావు మాట్లాడుతూ... కాళోజి నారాయణరావు జీవితాన్ని తెలంగాణకోసం అంకితం చేశారని తన భావాలను తెలంగాణ యాసలో అందరికీ అర్దమయ్యే బాషలో చెప్పారని తెలిపారు. 1992లో ఆయనకు భారత ప్రభుత్వం పద్మవిభూషన్ పురస్కారాన్ని అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్‌పివో ఉన్నం రామకృష్ణ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు ఆర్టీసీ.. కార్యక్రమంలో పాల్గొన్న డిపో మేనేజర్

*బోనకల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :*



బోనకల్‌లో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని మండలంలో ఆళ్ళపాడు గ్రామంలో శుక్రవారం సర్పంచ్ మర్రి తిరుపతిరావు అద్యక్షతన నిర్వహించారు. మధిర డిపో మేనేజర్ ఎస్ దేవదానం మాట్లాడుతూ.... ఆర్టీసీ ప్రజలకు, విద్యార్ధులకు ప్రయాణాలలో రాయితీలలో ద్వారా అనేక ప్రయోజనాలు కల్పిస్తున్నదని, స్కూల్ విద్యార్ధులకు ఫ్రీబస్ పాసులు, ప్రజలకు నెలవారి సీజన్ పాసులు అందిస్తూ 50సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నదని, ప్రస్తుతం పెరిగిన ఆయిల్ దరలతో ఆర్దిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని, వ్యయ భారం తగ్గించుకొని సర్వీసులు పెంచాలంటే ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు. ప్రజుల ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం చేయడం సురక్షితం కాదని ఆర్టీసీ బస్సులో శిక్షణ పొందిన డ్రైవర్లు బస్సులు నడపడం వలన క్షేమంగా గమ్యస్ధానాలు చేరుతారని డిపో మేనేజర్ గుర్తు చేశారు. కలకోట సర్పంచ్ మాట్లాడుతూ.... ఆర్టీసీ ద్వారా ప్రజలకు సర్వీస్‌లు పెంచాలంటే సర్వీస్ చార్జీ ఖచ్చితంగా అమలయేనయలా చూడాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగం శ్రీనివాసరావు మాట్లాడుతూ.... అదనంగా 2ట్రింపులు మధిర నుండి ఖమ్మం, వయా, ఆళ్ళపాడు మీదుగా 2ట్రింపులు వేయాలని కోరగా దానికి మేనేజర్ స్పందిస్తూ బోనకల్‌లో అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కాగానే ట్రింప్పులు పెంచుతామన్నారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఇన్సిపెక్టర్ హుస్సెన్, టీసీఎస్ రెడ్డి, నాగులుమీరా, ఆళ్ళపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు, గోవిందపురం (ఎ) సరనపంచ్ భాగం శ్రీనివాసరావు, కలకోట సర్పంచ్ యంగల దయామణి, అసోసియేట్ ప్రొపెసర్ ఆమరయ్య, పీఈటి మాదవరావు, పారా కోటేశ్వరరావు, తోటపల్లి సాల్మన్, గ్రామ పెద్దలు, విద్యార్ధులు, సామాజిక కార్యకర్త మరీదు, బరకయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు యలమద్ది వెంకటేశ్వరరావు

*చింతకాని, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :*



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని రాష్ట్ర పీఆర్టీయు అసోసియేట్ అద్యక్షులు యాలమూడి వెంకటేశ్వరరావు కోరారు. మండలంలో 2వ రోజు క్యాంపెయిన్‌లో భాగంగా తిమ్మినేనిపాలెం, లచ్చగూడెం, కోమట్లగూడెం, నాగలికొండ, నాగులవంచ,పాతర్లపాడు, కోడుమూరు పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మాట్లాడుతూ.... ఉపాద్యాయుల సమస్యల మీద నిరంతరం తమ సంఘం పోరాడుతుందని ఆయన తెలిపారు. పీఆర్సీతో సహా అనేక విషయాల్లో ప్రభుత్వంతో నిర్దిష్టమైన చర్యలు జరిపి సాధించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం రావటం వలన విద్యార్ధులు కూడా పెద్దఎత్తున ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షితులయ్యారని ఆయన వివరించారు. ప్రభుత్వం కూడా ఖాళీగా ఉన్న ఉపాద్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాల యొక్క బౌతిక వనరుల కోసం కృషి చేయాలనిఆయన కోరారు. తమ సమయం పదోన్నతులు ఉపాద్యాయుల బదిలీల కోంస నిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాద్యాయుల కొరత వలన ప్రాథమిక విద్య దెబ్బతింటుందని త్వరలో సంఘం ఆద్వర్యంలో ఉపాద్యాయులు సమస్యల పై కార్యచరణ పథకాన్ని రూపిందిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్రనాయకులు వెంకటేశ్వరరెడ్డి,వెంకటరమణరావు, ప్రభాకర్‌రెడినడ, రెహమాన్, ఉద్దీన్, భాస్కర్, శ్రీనివాస్‌రావు, కృష్ణమోహన్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకరవాయి కేంద్రంగా అక్రమ వ్యాపారం

### పట్టించుకోని అధికారులు

### ఇసుక, గుట్కా మద్యం, గుడుంబా, రేషన్ బియ్యం

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని కాకరవాయి గ్రామ పంచాయితీ కేంద్రంగా అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇంత జరుగుతున్న పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం పట్టించు కోకపోవడం శోచనీయం. మండల కేంద్రానికి సుమారు 40కిలో మీటర్ల దూరంలో ఉన్న కాకరవాయి గ్రామం మేజర్ గ్రామ పంచాయితీ కావటం 3జిల్లాలకు సరిహద్దుగా ఉన్న కాకరవాయి గ్రామం ప్రతి అక్రమ వ్యాపారానికి నిలయంగా మారింది. గ్రామంలో అక్రమ ఇసుక, గుట్కా, రేషన్ బియ్యం, మద్యం, గుడుంబా అక్రమంగా విక్రయిసూనత రూ. లక్షలు దండుకుంటున్నారు. దీనిలో సంబంధించిన అధికారులు మామూళ్ళ మత్తులో ఉన్నట్లు తెలుస్తుంది. కాకరవాయి బస్టాండ్ సెంటర్‌లో ఒక మెడికల్ షాప్ యజమాని ఎదురుగా ఉన్న షాపులో అక్రమ గుట్కాను రవాణా చేసూనత రూ. లక్షలు దండుకుంటున్నాడు. కాకరవాయి సెంటర్‌లో ఉన్న ప్రభుత్వ బస్టాండ్ స్ధలాన్ని ఆక్రమించి భవనాన్ని నిర్మించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యాపారానికి పలువురు అధికారులు వత్తాసు పలుకుతున్నట్లు తెలుస్తుంది. అధికారులు నామమాత్రపు దాడులు చేయడం ద్వారా వ్యాపారం ఆగట్లేదు. అంతే ఆక్రమ ఇసుక రవాణా చేస్తూ ఒక ట్రిప్పు రూ. 7వేల నుంచి 8వేల వరకు ఇసుకను అమ్ముతున్నారు. రేషన్ బియనయం కాకరవాయి గ్రామం నుంచి ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు. మద్యం మాత్రం సూర్యపేట, మహబూబాద్, నల్గొండ నుండి తీసుకొచ్చి కలీనత మద్యాన్ని అమ్ముతున్నారు. గుడుంబా మరిపెడమండలం నుండి తీసుకొచ్చి విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఎక్సైజ్ అధికారులు మాత్రం పట్టించుకోవట్లేదు. గతంలో ఎక్సైజ్ అధికారులకు సూర్యపేట మదనయం దొరికిన ఎక్సైజ్ అధికారులపై బెల్ట్ షాప్ నిర్వహించే వ్యక్తులు పెట్రోల్ పోసి దాడి వ్యక్తం చేశారు. అయినా వారిపై ఏలాంటి చర్యలు తీసుకోలేదు. ఇంత అక్రమ వ్యాపారం నడుస్తున్న అధికారులు స్పందించకపోవడం శోచనం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ వ్యాపారాన్ని నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## అన్ని దానాల్లో కల్లా అన్నదానం గొప్పది

### : ఎంపీడీవో శ్రీనివాసరావు

*చింతకాని, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :*
అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని చింతకాని ఎంపీడీవో టి శ్రీనివాసరావు శుక్రవారం పేర్కొన్నారు చింతకాని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా గణేస్ ఉత్సవ కమిటీ ఎమ్మార్వో ఆఫీస్ కాలనీ యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని చింతకాని సర్పంచ్ బండి సుభద్ర, జడ్పీటీసీ తిరుపతి కిషోర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటియువత సామాజిక కార్యక్రమాల్లో ఉందుండాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్దిలో సైతం యువత పాత్ర కీలకమైందని జడ్పీటీసీ కిషోర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, గ్రామ పంచాయితీ కార్యదర్శి కొండపల్లి అనిల్‌కుమార్, ఎమ్మార్వో ఆపీస్ కాలనీయూత్ సభ్యులు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.






## ఘనంగా కాళోజీ జయంతి

*చం(ద్రుగొండ, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త:*



చం(ద్రుగొండ ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం కాళోజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం పురస్కరించుకొని మన తెలంగాణ భాషను, యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజా కవి కాళోజీ అని అన్నారు. ఎంపీటీసీ దార వెంకటేశ్వరరావు, సూరా వెంకటేశ్వర్లు, ఎంపీవో తులసీరాం, జూనియర్ అసిస్టెంట్ నితిన్, ఎంపీవో తులసీరాంలు పాల్గొన్నారు.

## హెడ్డాఫీస్‌లో కాళోజీ జయంతి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*

సింగరేని హెడ్డాఫీస్‌లో కాళోజీ నారాయణరావు 108వ జయంతిని నర్విహించారు. ఈ సందర్భంగా జీఎం పర్సనల్ ఆనందరావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాళోజీ చేసిన పోరాటాలు అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం సీపీపీ నరసింహారావు, ఎంఆర్‌జీకే మూర్తి, కార్పొరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, బీహెచ్ వెంకటేశ్వరరావు, సుబ్బారావు, డీవైపీఎం ముకుంద సత్యనారాయణ, సీనియర్ పీవోలు బేతిరాజు, సుశీల్‌కుమార్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఎడవల్లిని సన్మానించిన తాటిపల్లి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*

పట్టణంలోని గణేష్‌టెంపుల్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడిని టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తాటిపల్లి శంకర్‌బాబు ఆధ్వర్యంలో ఎడవల్లికి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, గిన్నారపు నాగేందర్, జెలీల్, మోదే మోహన్‌రావులు పాల్గొన్నారు.



# జోరువానలో కూడా శోభాయాత్ర

*చం(ద్రుగొండ, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త:*

మండలంలోని వినాయక చవితి సందర్భంగా తొమ్మిది రోజులు పూజలు అందుకున్న వినాయక విగ్రహాలను మండలంలోని పలు గ్రామాల్లో నిమజ్జన చేపట్టారు. జోరున వర్షంలో కూడా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా శుక్రవారం చం(ద్రుగొండ రాజీవ్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన భక్తులు జోరువానలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వినాయకుడిని బ్యాండ్ మేళంతో ఊరేగిస్తూ డాన్స్ నృత్యాలు చేసుకుంటూ గ్రామంలో ఊరేగింపు అనంతరం అయ్యన్నపాలెం త్రిమూర్తులు దేవాలయం పక్కనే ఉన్న చెరువులో





నిమజ్జనం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో ఎస్సై విజయలక్ష్మి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా కాళోజీ జయంతి

*చుంచుపల్లి, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*



మండలంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బానోత్ గోవింద్ ఆధ్వర్యంలో కాళోజీ జయంతిన నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపసర్పంచ్ వనమా లక్ష్మి, కో ఆప్షన్ మెంబర్ వాసిరెడ్డి మురళి, జకర్యా, బలగం శ్రీధర్, కిట్టు, ప్రియాంక, సెక్రటరీ బాబురావులు పాల్గొన్నారు.

## జెడ్పీ కార్యాలయంలో కాలోజీ జయంతి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*



జెడ్పీ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విద్యాలత, ఎంపీపీ బాదావత్ శాంతి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వినాయక మంటపంలో ప్రత్యేక పూజలు

*పాల్వంచ, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*

వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన మంటపంలో శుక్రవారం లలిత పరమేశ్వరి అమ్మవారి సహస్ర నామ అష్టోత్తర నామాలు, లక్ష్మిగణపతి నామాలతో పూజలు జరిపించారు. వేద పండితులు నాని శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చలువాది రాజ్యలక్ష్మి, పెండ్యాల రోజాలక్ష్మి, కొప్పరపు సౌజన్య, తాటిపల్లి దీప్తి, గడ్డల కల్యాణి, వారణాసి ధనలక్ష్మి, సంకా రమాదేవి, గుబ్బ దుర్గా, కొప్పరపు నాగేశ్వరి, హారిక, పసుమర్తి నిర్మల, తాటికొండ స్వప్న, వంకధార ఇందిరా, జూలూరు మణి, ధనలక్ష్మిలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో కాళోజీ జయంతి

*చుంచుపల్లి, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*

మండలంలోని చుంచుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బాదావత్ శాంతిలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, ఎంపీటీసీ ముక్తి సరస్వతి, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్ ఖాన్, కుమారస్వామిలు పాల్గొన్నారు.



## నిమజ్జనానికి బయల్దేరిన గణపయ్యలను దర్శించుకున్న ఎడవల్లి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపయ్యలను టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ దర్శించు కునర్నారరు. నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణపతులను దర్శించుకొని పూజలు చేశారు. హనుమాన్‌బస్తీకి చెందిన చిన్న, వెంకటన్న, బూడిదగడ్డ కాంగ్రెస్ నాయకులు చంద్రకళ, బాబూక్యాంప్ గోవర్ధన్, దుర్గారాశి వెంకన్న విగ్రహాల వద్దకు వెళ్లి పూజలు చేశారు.



# అవార్డులు సమాజం పట్ల బాధ్యతను రెట్టింపు చేస్తాయి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త): అవార్డులు సమాజం పట్ల మరింత బాధ్యతను రెట్టింపు చేస్తాయని డీఈవో సోమశేఖరశర్మ అన్నారు. యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం అవార్డులు అందుకుంటున్న వారికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 11వ తేదీన కొత్తగూడెం డీఆర్‌డీపీ సమావేశ మందిరంలో అవార్డులు ప్రధాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు డీఈవో ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భిక్కులాల్, షేక్ దస్తగిరి, సతీష్ గుండవనేని, శ్యాంకుమార్, సైదులు, వెంకటేశ్వరరావు, రవి, కే.వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రేగళ్లపెద్దతండాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త): మండలంలోని రేగళ్లపెద్దతండా గ్రామంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ భూక్యా సోనా పాల్గొని ఈ శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాట నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జాటోత్ శ్రీనివాస్, భావ్‌సింగ్, భిక్కులాల్, హరిబాబు, శ్రీనివాస్, కిరణ్, అజ్మీరా మోహన్, భూక్యా కిషన్, సీతారాం, రూప్లా తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్‌లో కాళోజీ జయంతి

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త): చాతకొండలోని 6వ బెటాలియన్‌లో కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి కమాండెంట్ వీవీ రమణరెడ్డి పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్‌లు శ్రీనివాసరావు, కాళిదాసు, బెటాలియన్ యూనిట్ ఆస్పత్రి వైద్యులు రవిబాబు, ఆర్‌ఐలు, ఆర్‌ఎస్సైలు, బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రివేణిలో కాళోజీ నారాయణరావు జయంతి

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):



త్రివేని పాఠశాలలో శుక్రవారం కాళోజీ 108వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, జగదీష్, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిల్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య పాల్గొన్నారు.

## శ్రీచైతన్య స్కూల్‌లో కాళోజీ జయంతి

పాల్వంచ, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త): పాల్వంచ పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుభాషా దినోత్సవాన్ని జరిపారు. ముందుగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన రచించిన రచనలు, ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ ఎవిద్య, డీజీఎం చేతన్, ఆర్‌ఐ జయప్రకాష్, కో ఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నాగేశ్వరరావు, నరేష్, వర్ధిని తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కొత్వాల

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ మండలం 13వ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ సరస్వతి అధ్యక్షతన నిర్వహించారు. రైతుల అభివృద్ధి కోసం రైతుబంధు, రైతు రుణమాఫీ, రైతుబీమా పథకం, ప్రభుత్వం మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు, సబ్సిడీపై విత్తనాలు, ఎంఆర్‌పీ ధరలకే ఎరువులు పంపిణీ లాంటి పథకాలు సీఎం కేసీఆర్ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## గౌతంపూర్‌లో కాళోజీ జయంతి

చుంచుపల్లి, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):



మండలంలోని గౌతంపూర్ పంచాయతీ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. సర్పంచ్ సుజాత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ షర్మిల, సభ్యులు రాజు,ఏఎన్ఎం విజయ, ఆశాలు సరిత, సరోజ, ఇట్టబోయిన రాజేశ్వరి, గుమస్తా శివ, సిబ్బది పాల్గొన్నారు.

## మండలంలో పోషణ్ అభియాన్

చుంచుపల్లి, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త): మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి వరలక్ష్మీ పాల్గొని పోషకాహారం ప్రాముఖ్యత, పోషకలోపం ఉన్న వారు ఎలాంటి ఆహారం తీసుకోవాలనే విషయాలను వివరించారు. అనంతరం త్రిజ్ఞ చేయించారు. చుంచుపల్లి తండా సర్పంచ్ ధనలక్ష్మీ, సీడీపీవో లెనీనా స్వర్ణలత, సూపర్‌వైజర్ భవాని, ఎస్‌కే హసీనా, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.






## మహిళా కళాశాలలో కాళోజీ జయంతి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):



స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. అనంతరం తెలుగుభాషా దినోత్సవాన్ని జరిపారు. ప్రిన్సిపాల్ చింతా శారద, ప్రొఫెసర్ పూర్ణచందర్‌రావులు పాల్గొని తెలుగుభాష విశిష్టత, కాళోజీ జీవిత చరిత్రను వివరించారు. స్వప్న, పద్మాంజలి, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ మంటపంలో అన్నదానం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):



మున్సిపాలిటీ పరిధిలోని నాగయ్యగడ్డ గణేష్ ఉత్సవాల ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌన్సిలర్ కంచర్ల జమలయ్య పాల్గొని అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి శంకర్, శ్రీను, శ్రావణ్, భరత్ కుమార్, ప్రేం, మధు, ముత్యాల శ్రీను, కుమ్మరి శ్రీను, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పంజాబ్‌గడ్డలో పోషణ వారోత్సవాల ర్యాలీ

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):




మున్సిపాలిటీ పరిధిలోని పంజాబ్‌గడ్డ 7,8,9 సెంటర్లలో పోషణ వారోత్సవాల ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. కౌన్సిలర్ కంచర్ల జమలయ్య పాల్గొని మాట్లాడారు. గర్భిణీలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని, గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉంటేనే ఆరోగ్యమైన బిడ్డలకు జన్మనిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు భాగ్యరేఖ, శైలజ, జుంతాజ్, ఆయాలు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో కాళోజీ జయంతి

పాల్వంచ, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):



కేటీపీఎస్ 5,6 దశల పరిపాలనా భవనం ఎదుట కాళోజీ నారాయణరావు 108వ జయంతిని సీఈ రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాళోజీ నారాయణరావు ప్రదర్శించిన పోరాట స్ఫూర్తిని కొనియాడుతూ వారి రచనలను మననం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు కాటం సంజీవయ్య, వమోవీర్, వరప్రసాద్, ఆర్.అనిల్‌కుమార్, టి.సుధాకర్, ఎస్ఏవో రామారావు, ఎస్‌పీఎఫన హరిచంద్‌లు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లల పెళ్లి కానుక ' కళ్యాణ లక్ష్మీ'

**రూ. 30 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ**

**జోరు వానలో ఎమ్మెల్యే సండ్రకు పూల వర్షంతో స్వాగతం పలికిన ప్రజలు**

*సత్తుపల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*
పట్టణ, మారుమూల గ్రామాలలో నిరుపేద కుటుంబాలైన ఆడ పిల్లల వివాహానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెళ్లి కానుక పేరుతో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పధకాల కింద ఒకొక్కరికీ రూ. 1 లక్షా 116ల చొప్పున అందించి పేద కుటుంబాలకు సహాయ పడుతున్నారని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. సత్తుపల్లి పట్టణంలో ఈ రోజు శుక్రవారం 1వ, 2వ, 3వ, 12, 13, 14,15,16 వార్డులలో రూ. 30 లక్షల పైగా కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్, ముఖ్యమంత్రి సహాయ నిధి పధకాల కింద లబ్ధిదారులకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చెక్కులను పంపిణీ చేశారు. వీటితో పాటు నూతనంగా పెన్షన్ మంజూరైన లబ్దిదారులకు గుర్తింపు కార్డులను అందజేయడం



జరిగింది. పై వార్డులలో పేదింటి ఆడపిల్లల పెళ్లి కానుకతో పాటు కళ్యాణ లక్ష్మీ లబ్దిదారులకు చెక్కులతో పాటు సొంత ఖర్చుతో ఆడపిల్లలకు అ ఒదజేయడం జరిగింది. అనంతరం ఆయా వార్డులలో జరిగిన ఆయా కార్యక్రమాలలో భాగంగా పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాల తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. సీఎం కేసీఆర్ వచ్చిన తరువాత ఆసరా పెంఛన్లు, నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్లల పెళ్లికి ఆర్థిక సహాయం ఏవిధమైన పైరవీలు లేకుండా రాజకీయాలకు అతీతంగా కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్, సీఎం రిలీఫ్ ఫండ్, రైతు బంధు, రైతు భీమా తదితర పధకాలు పేద వాడే గేటురాయిగా పెట్టుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పధకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. జోరు వానలో ఎమ్మెల్యే సండ్రకు ఆయా వార్డులలో కౌన్సిలర్లు వీరపనేని రాధిక బాబి, దేవరపల్లి ప్రవీణ్ కుమార్, సూరిబాబు, దూదిపాల రాంబాబు, సలీమాఖాతూన్, అద్దంకి అనీల్ కుమార్, రఘు,వేములపల్లి పుష్పలత, గ్రాండ్ మౌలాలీల ఆధ్వర్యంలో వార్డు ప్రజలు పెద్ద ఎత్తున్న ఎమ్మెల్యే సండ్రకు పూల మాలలతో స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, తహసీల్దార్ టి. శ్రీనివాసరావు, సీఐ టి. కరుణాకర్, కమిషనర్ కె. సుజాత, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె. రఫీ, మల్లూరు అంకం రాజు, టీఆర్ఎస్ యూత్ అద్యక్షులు వల్లభనేని పవణ్ తదిత కార్యకర్తలు, నాయకులు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

*కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. నీటి వనరులైన చెరువులు, వాగులు పొంగిపొర్లుతున్న వాటికి సంబంధించి ప్రజలు రవాణా లేదా దాటకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు ప్రమాదస్థాయిలో పొంగిపొర్లుతున్న వాగులు, రహదారిపై ప్రయాణాలు చేయకుండా అటువంటి రహదారులను ట్రాక్టర్లతో బ్లాక్ చేయాలని చెప్పారు.

## గణేష్ మంటపంలో అన్నదానం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*
పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐకమత్యాన్ని, సోదరభావాన్ని పెంపొందించేందుకు వేదిక కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పట్టణంలోని 30వ వార్డు మధురబస్తీలో ఏర్పాటు చేసిన గణేష్ మంటపంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నేరెళ్ల సమైక్య, నాయకులు పిడుగు శ్రీనివాస్, సుధాకర్, కుమార్, వెంకాయమ్మ,. వెంకట్, గోపీ, విశాల్, సందీప్, భాను, మంగతాయి, హరి, రవి కుమార్‌లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ జయంతి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*
మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యమంలో కమిషనర్ నవీన్, మేనేజర్ సత్యనారాయణ, టీపీవో ప్రభాకర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి తరలిన గణనాధులు



*కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*
తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాధులు నిమజ్జనానికి తరలారు. ఈసందర్భంగా ప్రకాశం స్టేడియంలో జరిగిన పూజల్లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సూపర్‌బజార్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేజీ పై నుంచి నిమజ్జనానికి వెళ్తున్న గణపయ్యలకు పూలమాలలు వేసి పూజలు



చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మునిసిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, గణేష్ టెంపుల్ చైర్మన్ తాటిపల్లి శంకర్‌బాబు, ఈవో సులోచన, టీఆర్ఎస్ నాయకులు మసూద్, బోడా గణేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. నారాయణరావు చిత్రపటానికి ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ .. కాళోజీ కవితా విలువలను విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని తోగూడెం పాఠశాలలో కాళోజీ జయంతి వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాళోజీ తన రచనల ద్వారా సమాజాన్ని జాగృతం చేస్తూ తెలంగాణ భాషను, యాసను వెలిగెత్తి చాటి తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన ప్రజాకవి కాళోజి నారాయణరావు అని ఉపాధ్యాయులు గుర్తుచేసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయుడు బి.రవి, తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వచ్ఛగురుకులంలో పాల్గొన్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*
భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛ గురుకుల ప్రోగ్రాంలో భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య పాల్గొన్నారు. కళాశాలకు చేరుకున్న వీరయ్యను ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు స్వాగతం పలికి ఘనసన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు స్టాఫ్‌తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు పొందిన గిరిజన బాలికలను అభినందించారు. గిరిబిడ్డలు అన్ని రంగాల్లో దూసుకుపోవాలని ఆకాంక్షింఆరు. విజయవంతంగా స్వచ్ఛ గురుకుల ప్రోగ్రాంను నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్‌ను అభినందించారు. గురుకుల పాఠశాల, కళాశాల నిర్వహణ భేష్‌గా ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో



కళాశాల అధ్యాపకులు, టీచర్స్, సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## అంబురాన్ని అంటిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణ సరిహద్దు గ్రామమైన ఎటపాకలోని స్టోర్‌లైన్‌లో గణపతి నవరాత్ర ఉత్సవాలు అంబురాన్ని అంటాయి. దుమ్ముగూడెం మండలంలోని నర్సా పురం గ్రామంలో గల చిన్న అరుణాచల క్షేత్ర నిర్వ హకులు శివ నాగస్వామి అర్చకులుగా వ్యవహరించగా గ్రామంలోని పలువురు దంపతులు పూజలు నిర్వహించారు. అదేవిదంగా భూక్యా కిషోర్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టోర్‌లైన్ ఉత్సవ కమిటీ సభ్యులుగా భూక్యా కిరణ్, యాద ఆదిత్య, ఆకుశెట్టి రాము, సంతపూరి శ్రీను, సంతపూరి వెంకట్(నాని), బాలు సంగం, కురినాల నాగేంద్ర, మోతుకూరి శ్యామ్, సొల్లేటి శ్రీశ్రీ, బానోతు జయంత్, మోతుకూరి సాయికిరణ్, గోపి, గుమ్మడి నరసింహారావు, యర్రంశెట్టి నవీన్,చెన్నోజు రాజేష్, చెన్నోజు రామకృష్ణ (బన్ను), విమల్, ఉదయ్, మణికంఠరెడ్డిలు వ్యవహరించారు.

## భారీ వర్షంలో ఎస్సై సేవలు అభినందనీయం

*పాల్వంచ, సెప్టెంబర్ 9 - ప్రభాతవార్త:*
జిల్లాలోని పాల్వంచ పట్టణంలో శుక్రవారం అతి భారీ వర్షం కురిసింది. దీంతో జాతీయ రహదారపిఐ భారీగా వరదనీరు చేరింది. దీనివల్ల పట్టణంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో రోడ్డుపై నుంచి భారీగా వరదనీరు ప్రవహించడంతో ఎస్సై నరేష్ వెంటనే స్పందించి గొడుగు వేసుకొని ట్రాఫిక్‌ను నియంత్రించారు. వర్షంలో ఎస్సై చేసిన సేవలను పలువురు కొనియాడారు.








## న్యూవిజన్‌లో తెలంగాణ భాషాదినోత్సవ వేడుకలు

ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకైన తెలంగాణా భాషాది నోత్సవాన్ని నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అబాద్ అలీ మాట్లాడుతూ బ్రతుకంతా దేశంకోసం త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తదనంతరం విద్యార్థులు ఆలపించిన గేయాలు అలరించాయి. విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సి.హెచ్.కార్తీక్, ప్రిన్సిపాల్, తెలుగు ఉపాధ్యాయులు పద్మ, రమేష్, దుర్గాకుమారి, పుష్పా, నాగమోహినిలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల నూతన భవనములు ప్రారంభం

కార్పొరేషన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



ఖమ్మం పట్టణంలోని 60వ డివిజన్ రామన్నపేట ప్రాథమిక పాఠశాల నందు అంగన్‌వాడీ కేంద్రాల నూతన భవనముల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాలేరు నియోజ కవర్గ శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి విచ్చేసి నూతన భవనములను శుక్రవారం ప్రారంభోత్సవంచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్‌సురభి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణులు హాజరయ్యారు. కాగా 60వ డివిజన్ కార్పొరేటర్ నిరంజన్, మహిళా, శిశు అభివృద్ధి శాఖ ఖమ్మంజిల్లా డిడబ్ల్యుఒ సంధ్యా రాణి, డిఈ కె.శివగణేష్, ఇన్‌ఛార్జి సిడిపిఒ కోటేశ్వరి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సత్యశీల, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ బిందు, జూబ్లీపుర సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్, మహిళలు పెద్దలు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన మేయర్

కార్పొరేషన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



నేడు గణేష్ నిమజ్జనం సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని కాల్వొడ్డు సమీపంలోని మున్నేరు, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో గణేష్ విగ్రహాల నిమజ్జన ఘాట్‌ల వద్ద ఏర్పాటు చేసిన పనులను నగర మేయర్ పునుకొల్లు నీరజ శుక్రవారం పరిశీలించారు. శనివారం నగరంలో జరిగే శోభాయాత్రలకు ట్రాఫిక్ పోలీసు వారు నిర్ణయించిన మార్గంలో నిమజ్జనానికి విగ్రహాలను తీసుకురావాలని, నిమజ్జన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను, గజ ఈతగాళ్లను, లైట్‌లు, ప్రథమ చికిత్స స్టాల్స్ ఏర్పాట్లను పరిశీలించారు. గాంధీచౌక్ కూడలిలో స్తంభాద్రి ఉత్సవ కమిటీ స్వాగత మండపం ఏర్పాటు చేయడం జరిగిందని, అందరూ భక్తిశ్రద్ధలతో జాగ్రత్తలు పాటిస్తూ శోభాయాత్రలో పాల్గొనాలని వారు అన్నారు. వారితో పాటు సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ అడిషనల్ డిసిపి సుభాష్‌చంద్రబోస్, టౌన్ ఏసిపి ఆంజనేయులు, 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, టీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, డిఈ శ్రీనివాస్, సిఐలు చిట్టిబాబు, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇస్తాం

### మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ప్రభాతవార్త ప్రత్యేకప్రతినిధి, ఖమ్మం

జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆయన మంత్రి పదవి చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జర్నలిస్టు యూనియన్ నాయకులు ఆయనను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వర్కింగ్ ఇండియన్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రామనారాయణ మాట్లాడుతూ మంత్రిగా పువ్వాడ అజయ్‌కుమార్ విజయవంతంగా మూడేళ్లపాటు తన మంత్రిపదవిని నిర్వహించారని అన్నారు. సమర్థవంతమైన మంత్రిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని, ప్రజలకు మరింత సేవలు అందించి ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని యూనియన్ నాయకులతో కలిసి రాంనారాయణ మంత్రిని



కోరారు. కోవిడ్ సమయంలో మంత్రి అజయ్‌కుమార్ కోవిడ్‌బారిన పడినా జర్నలిస్టుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపారని, ఇటీవల తాను అస్వస్థతకు గురైన సందర్భంలో కూడా మంత్రి ఎంతో గొప్పగా స్పందించారని రాంనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి స్పందిస్తూ తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని రాంనారాయణతో పాటు ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తినప్పుడు జర్నలిస్టులు అందరికీ అండగా ఉంటామని అన్నారు. అనారోగ్యం నుంచి త్వరగా కోలుకున్న రాంనారాయణను మంత్రి అభినందించారు. ఆయన ఛలోక్తిగా మాట్లాడుతూ మీరు జర్నలిస్టు నాయకులు మా అందరికీ వినాయకులు అంటూ నవ్వుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఇండ్ల స్థలాల విషయంపై స్పందిస్తూ ఇదివరకు సుప్రీంకోర్టులో ఇళ్లస్థలాల కేటాయింపుకు సంబంధించి క్లియరెన్స్ రావాల్సి ఉండడం వల్ల పరిష్కరించటంలో ఇబ్బంది కలిగిందన్నారు. కాగా ఇటీవల సుప్రీంకోర్టు జర్నలిస్టులకు ఇల్ల స్థలాలు కేటాయించే అంశంపై క్లియరెన్స్ ఇచ్చినందున ఇక ఆ విషయంలో ముందుకు అడుగులు వేసేందుకు అడ్డంకులు తొలగిపోయాయని అన్నారు. త్వరలోనే ఇల్ల స్థలాల సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా అధ్యక్షులు నర్వనేని వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనకం సైదులు, నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మాటేటి వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు మోహిద్దీన్, యూనియన్ జిల్లా నాయకులు యోగినాటి మాధవరావు, శివానంద, జనార్ధనాచారి, రాంబాబు పాల్గొన్నారు.

# ప్రభుత్వం లీజుకిచ్చిన గ్రానైట్ క్వారీపై బెదిరింపులు

**ఇంజన్లు ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**క్వారీ యజమానురాలు కొమ్మినేని మమత**

ఖమ్మం ప్రభాతవార్త సెప్టెంబర్ 9

ప్రభుత్వం లీజకు ఇచ్చిన గ్రానైట్ క్వారీపై విష్ణు గ్రానైట్‌కు చెందిన యాజమాన్యం బెదిరింపులకు పాల్పడుతూ అనధికారికంగా ఇంజన్లు ధ్వంసం చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు క్వారీ యజమాని కొమ్మినేని మమత జిల్లా అధికారులను కోరారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఖమ్మంరూరల్ మండలం పోలేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 156/3లో హెక్టార్ల ప్రభుత్వ భూమిని గ్రానైట్ క్వారీగా 2009 నుంచి 2029 వరకు 20 సంవత్సరాలు కొమ్మినేని మమత పేరుతో అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. 2013 వరకు క్వారీ పనులు నిర్వహించామని తెలిపారు.



విష్ణు గ్రానైట్ యజమాని కిషన్ అగర్వాల్ మా పట్టా భూమిలో క్వారీ పనులు చేయొద్దని బెదిరించారని ఆరోపించారు. కేసుపెట్టి కోర్టుకు వెళ్లారు. 2016లో మాకు అనుకూలంగా కోర్టు ఆర్డర్ ఇచ్చింది. అయినా బెదిరింపులు ఆగడం లేదని, ఆర్థిక సమస్యల వల్ల మా బంధువుల సహకారంతో ప్రభుత్వానికి లీజుకు కట్టవలసిన 14లక్షల రూపాయలు కట్టి మూడు ఇంజన్లతో క్వారీ పని ప్రారంభించామని, విష్ణు గ్రానైట్ వారు పనులు చేయొద్దని మూడు ఇంజన్లను రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారనీ, అనుమతి ఉన్న పత్రాలు పరిశీలించి వారిని మందలించి పని ప్రారంభించుకోవచ్చని ఇంజన్లను అప్పగించారనీ, మరలా క్వారీలో పని ప్రారంభం కావడంతో విష్ణు గ్రానైట్ సిబ్బంది దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశామని, ప్రభుత్వ అనుమతి ఉన్నప్పటికీ బెదిరింపులకు పాల్పడుతూ ఇంజన్లు ధ్వంసం చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను వేడుకున్నారు.

# మా కష్టం కానొస్తలేదా

**అసెంబ్లీ సాక్షిగా జివో రాకపోతే..**

**- ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం...**

**- 47రోజులుగా అరణ్య రోదన...**

**- కేసీఆర్ హామీకి నేటితో రెండేళ్లు పూర్తి..**

**- సిఎం చిత్రపటానికి నిరసనల వినతి**

రఘునాథపాలెం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మా కష్టం కానొస్తలేదా.. నలుబది ఏడురోజులుగా నిరసన.. అసెంబ్లీలో సిఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నేడు శుక్రవారంతో రెండేళ్లు పూర్తయింది. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల సాక్షిగా జి.ఓ. రాకపోతే.. ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం... చిరుద్యోగుల అరణ్య రోదన అంతా ఇంతా కాదు.. తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల జాయింట్ యాక్షన్ కమిటీ శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి వీఆర్ఏలు వినూత్నరీతిలో నిరసన గళం విప్పారు. ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ చెపితే మొదటిసారి మరిచి పోయారేమో అనుకున్నాం... రెండేళ్ల



క్రితం అసెంబ్లీలో పాలాభిషేకం చేసినం... సమయం కావాలేమో అంటూ సరిపెట్టుకున్నాం.. ముచ్చటగా మూడోసారి మరలా అసెంబ్లీలోనే కేసీఆర్ చెప్పారు... ఇంకేముంది ఇక అయిపోయింది అనుకున్నం... కానీ ఇన్నేళ్లు గడుస్తున్నా పాపం వీళ్ల కష్టం కష్టంగానే ఉండిపోయింది.. ఆర్థికంగా.. మానసికంగా చితికిపోతున్నా ఎందరో మరణిస్తున్నా.. ప్రభుత్వంలో చలనం లేదు. సుమారు 23వేల మంది 47 రోజులుగా వీఆర్ఏలు సమ్మె చేస్తున్నా పాలకుల కళ్లకు కనిపించకపోవడం శోచనీయం. 26మంది ఆసువులు ఉద్యమ పోరాటంలో బలి అయినా చలనం లేకోవడంతో విసుగుచెందిన వీరందరూ ఎలాంటి పోరాటాలకైనా సిద్ధం అంటూ ప్రకటిస్తున్నారు. పేస్కేలు ఊసే లేకుండా పోయింది. 55 ఏళ్లు నిండిన వారి స్థానంలో వారసులకు ఉద్యోగ అవకాశాల మాట సద్దిమూటగా మిగిలిపోయింది. అర్హత కలిగిన వారికి పదోన్నతులు ఇస్తామన్న హామీ కలగానే ఉంది. గ్రామ, మండల స్థాయిలో మా మొర ఆలకించాలంటూ వీఆర్ఏలు సంఘటితంగా కేసీఆర్ చిత్రపటం వద్ద పాలాభిషేకాలు నిర్వహించి ఎలుగెత్తి చాటుకున్నారు. ఫ్లెక్సీలకు నమస్కారాలు పెట్టి ఇచ్చిన హామీలు నెరవేర్చమని పత్రాలు వేలాడదీశారు. సీఎం కేసీఆర్ నోటివెంట వచ్చిన హామీలు అమలు చేయాలని, మోడువారిపోతున్న మా బతుకుల్లో జీవం నింపాలని వేడుకున్నారు. ఇప్పటికే 26 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని మరోక్క ప్రాణం పోకముందే డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. సహనంతో సమ్మె చేస్తున్నా చేతకాని వారుగా చూడొద్దని, తిరుగుబాటు చేస్తే నష్టపోయేది ప్రభుత్వమేనని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ సమస్యలు పరిష్కారం కాని ఎడల 20వేల మందితో అసెంబ్లీని ముట్టడిస్తామంటున్నారు. అయినా ప్రభుత్వం స్పందిచని ఎడల రాబోవు మునుగోడు ఉప ఎన్నిక లక్ష్యమవుతుందన్నారు. ఈ ఎన్నిక ద్వారా ప్రతి వి.ఆర్.ఏ మునుగోడు వెళ్లి ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు, చేసిన అన్యాయం గురించి వివరిస్తామని చివరి అస్త్రంగా ఉపయోగిస్తామని రఘునాథపాలెం మండల వీఆర్ఎల సంఘం అధ్యక్షుడు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అమరం రాము స్పష్టం చేశారు.




## బెల్ట్ షాపులను తొలగించాలి

### తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండలంలోని బెల్టు షాపులను మూసివేయ కుంటే ప్రత్యేక్ష ఆందోళన నిర్వహిస్తామని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి చెర్ప సత్యం డిమాండ్ చేశారు.మండలంలో బెల్టు షాపుల దందా మూడు పూలు ఆరుకాయలుగా కొనసాగుతుందని పేద,మద్యతరగతి జీవితాలను చిద్రం చేస్తుందని,మద్యం మత్తులో కుటుంబ ఆర్థిక పరిస్థితులు చిన్నా భిన్నమవుతూ,ఆర్థికంగా చితికిపోతున్నారని వారన్నారు. అధిక ధరలతో బెల్టుషాపులలో మద్యం అమ్మకాలను ప్రభుత్వమే ప్రోత్స హిస్తుందని లైసన్స్ వైన్స షాపుద్వారా ప్రత్యక్ష అమ్మకాల ద్వారానే బెల్ట్‌షాపుల దందా కొనసాగుతుందని వారు ఆరోపించారు.మండలంలో బెల్టు షాపుల దందా యదేచ్ఛగా కొనసాగుతుంటే ఎక్సైజ్ శాఖ వారు చోద్యం చూస్తున్నారని,మండలంలో పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు వాడ వాడకు వెలుస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని అన్నారు.బట్టుపల్లి గ్రామంలో కేజీబీవీ పాఠశాల పరిసరాల్లో ఉన్న బెల్టు షాపులను తక్షణమే తీసి వేసి బాలికల విద్యాలయానికి ఆకతాయిల నుండి రక్షణ కల్పించకుంటే మహిళా,విద్యార్థి ఇతర ప్రజాసంఘాలను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని వారు ఈసందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కనితి రాము,కొమరం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులపైన వెంటనే చర్యలు తీసుకోవాలి

### సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్(బీఎంఎస్)

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్‌రావు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09:*



సింగరేణి సంస్థ బ.ొాపాలవ్ల్లి ఏరియాలోని కేటీకే-8 గనిలో ప్రమాదాలకు కారణమైన సింగరేణి అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్(బీఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరమనేని రవీందర్‌రావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియాలో విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల సింగరేణి గనుల్లో వరస ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అన్ని ఏరియాల్లో మైనింగ్ అధికారుల కొరత ఉందన్నారు. భూగర్భగనులకు వెంటనే అధికారులను కేటాయించాలన్నారు. శ్రీరాంపూర్ ఏయాలో కూడా ప్రమాదాలు జరిగాయని అన్నారు. ప్రధానంగా సింగరేణి బొగ్గు గనుల్లో జరిగే ప్రమాదాలపై డీజీఎంఎస్ ద్వారా సమగ్ర దర్యాప్తు జరిపి భాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి యాజమాన్యం షేఫ్టీ విషయంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని తెలిపారు.

## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటాం

### అన్ని దందాల్లోనూ అధికార పార్టీ నాయకులు

### బీటీపీఎస్‌కు బొగ్గు లారీలు పోనివ్వం

### సీపీఐ ర్త్రాష కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09:*



ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు అడ్డుకుంటామని,మణుగూరు మండలంలో అనేక రకాల భూదందాలు జరుగుతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కొందరు అధికారి పార్టీ నాయకులు గుట్టమల్లారం గ్రామం వద్ద ప్రభుత్వ భూమిని అమ్మకానికి పెట్టారన్నారు. మణుగూరు కోర్టు వద్ద ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాన్ని జరుపుతున్నారన్నారు. ఈ రెండు విషయాలను సీపీఐ పార్టీ సిరియస్‌గా తీసుకుటుందన్నారు. అన్ని రకాల భూదందాల్లో స్థానిక ఎమ్మెల్యే, అతని అనుచరులు ఉన్నారన్నారు. ప్రభుత్వ ల్యాడ్‌ను గవర్నమెంట్ ఆఫీసుల నిర్మాణాలకు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూమి ఉంటే పేద ప్రజలకు ఇవ్వాలన్నారు. ఇలాంటి భూముల విషయంలో ఎమ్మెల్యే దూరంగా ఉంటే మంచిదని హెచ్చరించారు. పినపాక ఎమ్మెల్యే గెలుపులో గణనీయమైన పాత్ర తనది ఉందని చెప్పారు. అనవసరమైన విషయాల్లో దూరి అప్రతిష్టిపాలు అయితే తమకు చెడ్డపేరువస్తుదన్నారు.మణుగూరు ఏరియా నుంచి బీటీపీఎస్‌కు లారీల ద్వారా కోల్ ట్రాన్స్ పోర్టు చేసే కాంట్రాక్టర్‌తో కలిసి అధికార పార్టీ నాయకులు కుల రాజకీయం చేస్తున్నారన్నారు. ఈ కోల్ ట్రాన్స్ పోర్టుపైన లారీ ఓనర్లు, గుమస్తాలు, ట్రాన్స్ పోర్టర్లు, డ్రైవర్లు అండ్ క్లీనర్లు, ముఠాకార్మికులు, గుమస్తాలు ఆధారపడి ఉన్నారన్నారు. కోల్ ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్ అగ్రిమెంట్ రమ్మంటే అధికారపార్టీ అండంతో వాయిదా వేస్తుండన్నారు. గుమస్తాలను రెండు వర్గాలుగా చీల్చి రహస్య అగ్రిమెంట్ చేయాలని చూస్తున్నారన్నారు. కోల్ కాంట్రాక్టర్‌లు, అధికార పార్టీ నాయకులు ఇద్దరూ స్థానిక పోలీస్‌లపేరు చెప్పి అందర్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. వందలాది మంది సీపీఐ కార్యకర్తలతో వచ్చి బీటీపీఎస్‌కు కోల్ లారీలు పోకుండా అడ్డుకుంటామన్నారు. ఎంతమంది పోలీసులు వస్తారో చూస్తా న్యాయం జరిగే వరకు ఆటకాయిస్తామని హెచ్చరించారు. పోలీసులు రాజకీయం వైపు ఉంటారో..న్యాయం వైపు ఉంటారో పోలీసులు చెప్పాలన్నారు. మున్నాలక్ష్మీ కుమారి, ఆర్.లక్ష్మీ నారాయణ, సోందే కుటుంబరావు, అక్కి నర్సింహారావు, బాడిశ సతీష్, నారాయణలు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా జీఎం ఆఫీసు వద్ద ఏఐటీయూసీ ధర్నా

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్09:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం ముందు కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు.అనంతరం ఏరియా డీజీఎం(పర్స నల్) రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఏరియా బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్, బ్రాంచి నాయకులు రాంనర్సయ్య, శ్రీను, సుభానీ, మల్లేష్, సుధాకర్, రవి, యోహాన్, మేకల ఈశ్వర్, శ్రీను, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి మండపాలలో ఘనంగా అన్నదాన కార్యక్రమాలు

### -అన్నదానంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీ.ఐ రాజగోపాల్

*పినపాక, ప్రభాతవార్త :*

గణపతి నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా శుక్రవారం 9వ రోజు నవరాత్రుల పూజలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుని మండపాల వద్ద కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డు, గ్రామపంచాయతీ కూడలిలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఏడూళ్ళ బయ్యారం సీ.ఐ బి.రాజగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్థానికులతో ఆయన మాట్లాడుతూ అన్ని మతాలను గౌరవిస్తూ ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని సూచింఆరు. ఆయా కార్యక్రమాలలో కమిటీ సభ్యులు గీద సంపత్, పోలిశెట్టి సతీబాబు, గంద్రాతి ప్రవీన్, తోట గంగాధర్, ప్రకాష్, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.



## టీఆర్ఎస్ పార్టీలో పులువురు చేరిక

*అశ్వాపురం, సెప్టెంబర్09,ప్రభాతవార్త.*



టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో శనివారం పలువురు పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణరెడ్డి,అశ్వాపురం ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం డైరెక్టర్ సీపీఐ పార్టీకి చెందిన ఇరుగు నర్సయ్యను ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు గులాబి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేగా చేస్తున్న అబివృద్దిని చూసి పార్టీలో చేరుతున్నామని,వచ్చే ఎన్నికలలో ఆయన విజయానికి కృషి చేస్తామని తెలిపారు. మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ వితరణ

*అశ్వాపురం, సెప్టెంబర్09,ప్రభాతవార్త.*



అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న పేరెంట్స్ లేని విద్యార్థినీ,విద్యార్థుల చదువుకొరకు గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్ శుక్రవారం ఒక్కొక్కరికి 5వేల రూపాయలచొప్పున 19మందికి 95వేల రూపాయల నగదును అందజేశారు.గత సంవత్సరం కూడా 95వేల రూపాయలు ఆర్థికసాయం అందజేసినట్లు ఫౌండేషన్‌సభ్యులు తెలిపారు. జిల్లా ఇంటర్ మీడియట్ నోడల్ ఆఫీసర్ సులోచనరాణి,కళాశాల ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్, అధ్యాపకులు,గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు కె సోమయ్య, ఎం ప్రదీప్,కె రఘు,పెదిరెడ్ల శ్రీనివాస్,పివిజి వర్మ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం.. : ఎమ్మెల్యే

## - ఇల్లెందులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఇల్లెందు, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాలనలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నారని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజారోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనారోగ్యం పాలైన ప్రతి వ్యక్తి సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం వస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని 215 మందికి రూ.66,57,400 చెక్కుల్ని పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇంత మందిని ప్రభుత్వం ఆదుకొంటుందని వెల్లడించారు. ప్రజా క్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలో అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఆర్థిక భరోసా కలిగిస్తుందని కొనియాడారు. టీఆర్ఎస్‌ను నమ్ముకున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, అధిష్టానం ఎప్పుడూ కూడా కార్యకర్తల సంక్షేమం కూడా చూస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, ఇల్లెందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, ఇల్లెందు మండల జెడ్పీటీసీ వాంకుడోత్ ఉమాదేవి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, నాయలకు శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, తాతా గణేష్, బత్తిని రామ్మూర్తి, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పానుగంటి రాధాకృష్ణ, ఆంతోటి అచ్చయ్య, గంగుల సత్యనారాయణ, బొమ్మెర వరప్రసాద్, బావ్‌సింగ్, అబ్దుల్ నబి, గుండా శ్రీకాంత్, యలమద్ది రవి, గిన్నారపు రాజేశ్, నీలం రాజశేఖర, గిన్నారపు మహేందర్, దేరంగుల పోశం, దర్మా, ఇల్లెందు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.




## పిడుగు పాటుకు యువకుడు మృతి



టేకులపల్లి, సెప్టెంబర్9, ప్రభాతవార్త: టేకులపల్లి మండలంలోని పెట్రాంచెలక స్టేజి సమీపంలో కురుస్తున్న వర్షాలతో పిడుగు పడి యువకుడు మృతి చెదిన సంఘటన శుక్రవారం జరిగింది. బోడు పోలీసుల కథనం ప్రకారం పెట్రాం చెలక స్టేజికి చెదిన ఇస్లావత్ భావ్‌సింగ్ ఈరమ్మ దంపతుల కుమారుడు ఇస్లావత్ వసంతరావు (29) ఉదయం పత్తి చెనుకు వెళ్లి పత్తి చెనులో పాటు చేస్తుండగా వర్షం రావడంతో సమీపంలో ఉన్న చెట్టు కిందకి వెళ్లగా పిడుగు పడింది. పక్కనున్న ఇతర పోలాల రైతులు గమనించి చూసే సరికి అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు శవపరీక్ష నిమిత్తం ఇల్లందు వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు.

## ప్రజాకవి కాళోజికి ఎమ్మెల్యే ఘన నివాళి

ఇల్లెందు, ప్రభాతవార్త :



ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా శుక్రవారం ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవల్ని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, ఇల్లెందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, ఇల్లెందు మండల జెడ్పీటీసీ వాంకుడోత్ ఉమాదేవి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ సమస్యలు పరిష్కరించాలి

టేకులపల్లి, సెప్టెంబర్9 ప్రభాతవార్త: గత 47 రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్న వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలగాని బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వీఆర్ఏల దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆర్. శ్రీనివాస్, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యాక్షులు మాలోత్ సతీష్‌నాయక్, మండల అధ్యక్షుడు మూడు బిచ్చు, సీఐటీయు నాయకులు వీరన్న, ఈసం నరసింహారావు, నూకల రమేష్, చీమల మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పీవోను కలసిన సీపీఎం నాయకులు

టేకులపల్లి, సెప్టెంబర్9 ప్రభాతవార్త: కోయగూడెం ఓసి నూతన ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్‌ను కలసిన సీపీఎం, భూ నిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు శుక్రవారం పీవో కార్యాలయంలో పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఇల్లందు సింగరేణి ఏరియాలోని కోయగూడెం ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్. శ్రీనివాస్, నాయకులు ఈసం నరసింహారావు, వీరన్న, కుంజ రమేష్, చిట్టిబాబు, నవీన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి

టేకులపల్లి, సెప్టెంబర్9 ప్రభాతవార్త:




ప్రముఖ కవి, అభ్యుదయవాది తెలంగాణ యాస, బాషకు ప్రాణం అయిన కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను గురువారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.వి శ్రీనివాసరావు, యంపీడీవో కార్యాలయంలో యంపీడీవో దుద్దుకూరి బాలరాజు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణ రావు తెలంగాణకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యంపీవో జె.ఎల్ గణేష్ గాంధీ, ఎంపీవో శ్రీనివాస్, ఎపీవో , డిప్యూటి తహశీల్దార్, ఆర్ఐలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి వేతనాలు పెంచాలి

టేకులపల్లి, సెప్టెంబర్9 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీలలో మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలగాని బ్రహ్మాచారి ప్రభుత్వంను డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 12న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కొరుతూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని పంచాయతీ కార్మికులందరు జయప్రదం చేయాలని తెలిపారు. మల్టీ పర్పస్ విధానం కొసం తెచ్చిన జీవో 51ని రద్దు చేయాలని, జీవో 60 ప్రకారం కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యాక్షులు మాలోత్ సతీష్‌నాయక్, మండల అధ్యక్షుడు మూడు బిచ్చు, సీఐటీయు నాయకులు వీరన్న, ఈసం నరసింహారావు, నూకల రమేష్, చీమల మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మావో వర్ధంతి

### మావో ఆలోచనావిధానం సమాజానికి మార్గదర్శకం

టేకులపల్లి, సెప్టెంబర్9, ప్రభాతవార్త:




చైనా కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించిన మావో ఆలోచన విధానం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా మావో 46వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆనంతరం మాట్లాడారు. చైనాలో పెట్టుబడిదారీ వర్గానికి సామ్రాజ్యవాద, భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంఠ నిర్ధిష్టమైన విప్లవ మార్గాన్ని ఎంచుకుని చైనా విముక్తికై సాయుధ ప్రజా సైన్యానిన ఏర్పాటు చేసుకుని చైనాలో ఆక్టోబర్ విప్లవానికి మావో నాంది పలికారన్నారు. మావో బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి అన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

టేకులపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: ఈ నెల 12,13 తేదీలలో మహబుబాబాద్ జిల్లా బయ్యారంలో జరుగు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి నోముల భానుచందర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం టేకులపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల పట్ల యువత అవగాహన కొరకు ఈ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల అధ్యక్ష, కార్యదర్శి భూక్య లక్ష్మణ్, తోటకూరి సతీష్, సహాయ కార్యదర్శి బానోత్ క్రాంతి, జార్జి, గవాస్కర్, కిరణ్, రామ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ్‌యూత్ ఆద్వర్యంలో అన్నదానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని యావ్‌బజార్‌లో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 10వ రోజులో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిదిగా పాల్గొన్న మాజీ ఎంపీటీసీ సభ్యులు, విగ్రహ దాత జక్కం సర్వేశ్వరరావు చేతులమీదుగా ప్రారంభించారు. పిఏసీఎస్ సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి, యాదవ్ కుల పెద్దలు, గ్రామపెద్దలు, యువత, వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గురుకుల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా

### గురుకులాల ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

దమ్మపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం దమ్మపేట మండలంలో జరిగిన స్వచ్ఛ గురుకుల కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల/ కళాశాలలో స్వచ్ఛగురుకుల కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కాళోజి నారాయణరావు జయంతి వేడుకను జరిపారు. ఈక్రమంలో మెచ్చా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులు కల్పిస్తూ విద్యార్థిని, విద్యార్థులను నాణ్యమైన విద్య, ఆహారం, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తుందని అన్నారు. ఎక్కడా లేని సౌకర్యాలు గురుకులాల్లో సిఎం కెసిఆర్ అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, తెరాస మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, ఎంపిడిఓ చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యుడు బుడే, సర్పంచ్‌లు ఉయ్యాల వెంకటేశ్వరావు, మడివి దుర్గ, యార్లగడ్డ బాబు, అబ్దుల్‌జిన్నా, పానుగంటి చిట్టిబాబు, అబ్బులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## లక్ష్మిగణపతి ఆలయంలో భక్తులకు అన్నదానం

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

స్థానిక శ్రీ లక్ష్మిగణపతి ఆలయం వద్ద నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం భక్తులకు అన్నసమారాదన కార్యక్రమం నిర్వహించారు. గత 9రోజులుగా నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా 'స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. మద్యాహ్నం స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ చల్లా అరుణ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిగణపతి ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



## 47వ రోజుకు చేరిన విఆర్ఎల సమ్మె

### కెసిఆర్ చిత్రపటానికి సమస్యలపై వినతి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

పలు డిమాండ్‌ల సాధనకై విఆర్ఎలు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 47వ రోజుకు చేరుకుంది. ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో విఆర్ఎలకు ఇచ్చిన హామీ రెండు సంవత్సరాలు అయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటం వద్ద విఆర్ఎలు తమ సమస్యలపై వినతిపత్రాన్ని ఉంచారు. అనంతరం వారు మాట్లాడుతూ అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు విఆర్ఎలకు పే స్కేల్ అమలు చేయాలని, విఆర్ఎల వారసులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని, పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంగా జె నాగేశ్వరావు, ఊకే రమేష , నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ భాషా ధినోత్సవ సంబురాలు

దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్9 ప్రభాతవార్త :

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యంపిడివో చంద్రశేఖర్‌రావు ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు చిత్రపటానికి అశ్వారావుపేట



శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉధ్యమానికి తన రచనలతో ప్రజలను పోరాట యోధులుగా తీర్చిదిద్దడంలో స్పూర్తిని నింపిన రచయిత ,తెలంగాణ ప్రజాకవి కాళోజీ గురించి పలు ఆసక్తికర విషయాలను గుర్తు చేశారు. యంపిపి కార్యాలయంతో పాటుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా అధికారులు తెలంగాణ భాషా ధినోత్సవ సంబురాలను జరిపారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ స్వామి, పశువైధ్యశాలలో మండల పశువైధ్యులు మన్యం రమేష్‌బాబు, గిరిజన కార్పొరేషన్ కార్యాలయంలో మేనేజర్ యస్.నర్సింహారావు, వివిద గ్రామ పంచాయితీలలో సర్పంచ్‌లు, పెద్దగొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, పార్కలంగడి ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ బి.ధర్మ, తదితరులు ఘనంగా నివాళులర్పించి తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు జరిపారు.

## పేటలో ప్రజాకవి కాళోజి జయంతి కార్యక్రమం

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెరాస పార్టీ ఆద్వర్యంలో శుక్రవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి తెరాస నాయకులు



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజాకవిగా, ఉద్యమ కారునిగా ప్రజలను ఆయన ఎంతో చైతన్యవంతులను చేశారని ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, చిప్పనపల్లి బజారయ్య, శ్రీనివాసరావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -యంయల్‌ఏ మెచ్చా

దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్9 ప్రభాతవార్త :

విద్యాలయాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే మంచి ఆరోగ్యసంపదను కలిగి ఉన్నత విద్యలను పొందుతారని అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని మందలపల్లి సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఆయన హాజరయ్యారు. ముందుగా తెలంగాణా భాషా దినోత్సవం సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన స్వరాష్ట్రం సాధన కోసం చేసిన రచనా ఉధ్యమాన్ని గుంరించి పలు అంశాలను వివరించారు. కళాశాల ఆవరణ మొత్తం పరిశీలించారు. మొత్తం 30 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల ఏర్పాటు చేయడం, దానికి అనుగుణంగా ఉపాధ్యాయ, భోధనేతర సిబ్బంది సహాయంతో ప్రకృతి వనం, మొక్కల పెంపకం, ఆట స్థలం వంటి సకల సౌకర్యాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. అనంతరం ఇద్యార్ధులు సాధించిన విద్యా ప్రతిభలను యంయల్‌ఏ సమక్షంలో కళాశాల ప్రిన్సిపాల్ పివియన్ పాపారావు వివరించారు. దీనితో పాటుగా గిరిజన గురుకుల కళాశాలలో కూడా ప్రిన్సిపాల్ శ్యామ్‌కుమార్ ఆహ్వానం మేరకు యంయల్‌ఏ సందర్శించారు. స్వచ్ఛగురుకుల్ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో సుగంధ ద్రవ్యాల మొక్కలను నాటారు. వాటితో పాటుగా ఔషద ప్లాంట్‌లను ప్రత్యేక కుండీలలో హ్యాంగ్ చేశారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కె.శారద, గురుకుల వెల్ఫేర్ ప్రాంతీయ సహాయ సంచాలకులు డేవిడ్ రాజు, ఉపాధ్యాయులు, భోధనేతర సిబ్బంది తో పాటుగా స్థానిక అధికారులు యంపిడివో చంద్రశేఖర్ రావు, యంపివో కృష్ణ, మందలపల్లి పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, యంపిపి సోయం ప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, మందలపల్లి,దమ్మపేట సర్పంచ్‌లు మడివి దుర్గ, ఉయ్యాల వెంకటేశ్వరరావు, స్థానికులు దొడ్డాకుల రాజేశ్వరరావు, యార్లగడ్డ బాబు, జిన్నా, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు

**స్వచ్ఛ ఆశ్రమాలలో " స్వచ్ఛ భారత్ " :......................**

మండలంలోని ఆశ్రమ పాఠశాలల్లో సైతం ' స్వచ్ఛ ఆశ్రమ్ ' పేరుతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వారం రోజుల పాటు జరిగే కార్యక్రమంలో పాఠశాలలల్లో తరగతి గదులు పరిశుభ్రంగా ఉంచడం, డైనింగ్ హాల్‌లో , వాటర్ ట్యాంకుల పరిశుభ్రత, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి కార్యక్రమాలు, మొక్కలు నాటడం, పెరిగిన మొక్కలను కాపాడుకోవడం వంటి పలు కార్యక్రమాలతో ఆశ్రమాల లో స్వచ్ఛ భారత్ నిర్వహిస్తున్నారు. పెద్దగొల్లగూడెం ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, పిఇటి నాగమణి, భోధనేతర సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు కార్యక్రమంలో ఉన్నారు.



## జయలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు

దమ్మపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాచారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ జగదాంబ సమేత జయలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయంలో వినాయకున్ని గవర్నర్ జాయింట్ సెక్రటరీ భవాని శంకర్ ద ం ప త ు ల ు , సచివాలయం సిఎస్ఓ త్రినాద్ దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయంలో గల వినాయకుడికి ప్రత్యేక ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు.



# సాదాసీదాగా జరిగిన ఎంపిపి సమావేశం

**-విద్యుత్ బిల్లులు చెల్లించలేకపోతున్నాం : సర్పంచ్‌ల ఆవేదన**

*కారేపల్లి, ప్రబాతవార్త, సెప్టెంబర్ 9*

గ్రామ పంచాయతీలలో మిషన్ భగీరథ నీరు పూర్తి స్తాయిలో సరఫరా జరగకపోవడంతో పంచాయతీలు ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీటి సరఫరా చేస్తుండటంతో విద్యుత్ బిల్లులు బారంగా మారాయిని పలువురు సర్పంచ్‌లు ఆవేదనను ఎంపిపి సమావేశంలో వ్యక్తం చేసారు. సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల అధ్యక్షతన శుక్రవారం ఎంపిడివో కార్యాలయంలో మండల పరిషత్ సమావేశం సాదాసీదాగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సి ఉండగా ఎంపిటిసిలు ఆలస్యంగా రావటంతో రెండు గంటలకు ఆలస్యంగా సమావేశం ప్రారంభమైంది. పంచాయతీలకు మిషన్ భగీరద నీరు పూర్తిసా ్తయిలో సరఫరా జరగకపోవడంతో పంచాయతీల ద్వారా నీటి సరఫరా నిర్వహిస్తుండగా విద్యుత్ బిల్లులు భారీగా వస్తున్నాయని మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, జడ్పిటిసి వాంకుడోతు జగన్‌లు తెలపగా ఎంపిడివో చంద్రశేఖర జోక్యం చేసుకుని సంబంధిత మిషన్ భగీరథ ఎఇ నరేందర్‌తో మాట్లాడుతూ పంచాయతీల సమస్యల ప్రతిపాదనలను తయారుచేసి పై అధికారులకు తెలియజేయాలని ఆదేశించారు పశు సంవర్ధక శాఖకు సంబందించి ఉపేందర్ నివేదిక తెలుపుతుండగా ఉసిరికాయలపల్లి సర్పంచ్ బన్సీలాల జోక్యం చేసుకుని ఇటీవల గ్రామంలో మేకలకు రోగాలు వచ్చి చనిపోతున్నారని తెలుపగా ఎంపిడివో మాట్లాడుతూ ఆయా గ్రామాలలో పశువైద్య శిబిరాలను ఏర్పాటుచేసి అవగాహన కలి ్పంచాలని సూచించారు అంగన్వాడీ కే ంద్రాల నిర్వహణపై సూపర్వైజర్ సమీక్ష చదువుతుండగా ఎంపిడివో కలుగజేసుకుని గ్రామాలలో పౌష్టికాహారలోపంతో చిన్నారులు యుక్తవయస్సు మహిళలు రక్తహీనతతో అనారోగ్యానికి గురౌతున్నారని మండల వ్యాప్తంగా ఇలాంటి పరిస్తితి నెలకొందని తెలిపారు. దీనికి సంబందించి సర్పంచ్‌లు బాధితులను గుర్తించి అవసరమైన సహకారం అందించాలని సూచించారు సమావేశంలో వ్యవసాయ శాఖకు సంబంది ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు,జనుములు, జీలుగులు 60 శాతం సబ్సిడితో అందించటం జరిగిందన్నారు రైతుబంధు పథకం కింద 11వేల 980మంది రైతులకు రూ. 15కోట్ల 30 లక్షలు రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు అదేవిధంగా రైతుభీమా పథకం కింద వివిధ గ్రామాలకు చెందిన 6గురు రైతులు మృతి చెందగా నామినీ ఖాతాలలో రూ. 30లక్షలు జమ అయినట్లు చెప్పారు మండల వ్యాప్తంగా వ్యవసాయ సిబ ్బంద క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి నమోదు ప్రక్రియ పూర్తి చేసారన్నారు మండలంఒ 17వేల ఎకరాల్లో పత్తి, 2వేల ఎకరాల్లో మిర్చి, 700 ఎకరాల్లో మొక్కజొన్నసాగుచేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, డిటి లక్ష్మి, ఎఇలు నరేందర్, విజయ్, మండల వైద్యాదికారి హన్మంతరావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు



## ప్రతిభకు పేదరికం అవరోధం కావద్దు: డాక్టర్ మురళీకృష్ణ

*వైరా, సెప్టెంబర్09,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం వాసవి కళ్యాణ మండపంలో లయన్ వనమా విశ్వేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగాన ట్రిపుల్ ఐటిలో ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అద్యక్షులు చింతోజు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతిభకు చదువుకు పేదరికం అవరోధ కారాదని అన్నారు. ప్రతి విద్యార్థిలో ప్రతిభ ముఖ్యమని అన్నారు. పట్టుదల కృషి ఉంటే సాధించలేనిది ఏమి లేదని అన్నారు. ట్రిపుల్ ఐటిలో ర్యాంకు సాధించిన మాతంగి గోపిచంద్, కంచర్ల సుకన్యను ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం వనమా విశ్వేశ్వరరావును సభ్యులు, అభిమానులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రాయపూడి వెంకటేష్, కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరరావు, మైక్రో క్యాబినెట్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, మిట్టపల్లి సత్యంబాబు, కెవి.సుబ్బారావు, నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, వజినేపల్లి చక్రవర్తి, మరికంటి రాంగోపాల్, కాటేపల్లి రామకృష్ణ, ఏపూరి రాజారావు, గజ్జల కృష్ణమూర్తి, చింతలపాటి వెంకటేశ్వరరావు, కొణతాలపల్లి సుజిత్, వై.బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మవిశ్వాసం ఉంటే లక్ష్యాన్ని సాధించవచ్చును

**ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత**

**నీట్ ర్యాంకర్ సంగెపు జ్యోత్స్నకు సన్మానం**

*వైరా, సెప్టెంబర్09,ప్రభాతవార్త:*

కృషి, పట్టుదల ఉంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చుని ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత అన్నారు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు సంగెపు కృష్ణ, అరుణ దంపతుల కూతురు సంగెపు జ్యోత్స్న నీట్ 2022 పరీక్షలో 555 మార్కులతో ఆల్ ఇండియా స్థాయి 45260 ర్యాంకు సాధించింది. జ్యోత్స్నకు హైదరాబాద్ గాంధి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ నందు ఫ్రీ సీటు వచ్చే అవకాశం ఉంది. ఈ సందర్భంగా శుక్రవారం స్నానాల లక్ష్మీపురంలోని వారి స్వగృహం నందు గుడిమెట్ల రజిత సంగెపు జ్యోత్సనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత మాట్లాడుతూ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఇష్టపడి చదువుతూ తల్లిదండ్రులు గర్వించే విధంగా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సంగెపు జ్యోత్స్నకు సూచించారు. మధ్యతరగతి కుటుంబమైన ఆడపిల్ల అని నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల మోహన్‌రావు, సంగెపు జ్యోత్స్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఈ నెల16,17,18న జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతం చేయండి: ఎమ్మెల్యే రాములునాయక్

*వైరా, సెప్టెంబర్09,ప్రభాతవార్త:*

వైరాలోని కృషి విజ్ఞాన కేంద్రం నందు ఏసిపి రెహమాన్ అధ్యక్షతన ఈ నెల16,17,18 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం జరపాల్సిన తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్స వాలు విజయవంతం చేయాలని వైరా నియోజకవర్గంలోని అధికారులు, ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధులుగా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్, అడిషనల్ కలెక్టర్ స్నేహత హాజరై మాట్లాడారు. ఈ నెల16వ తేదీన వైరా నియోజకవర్గ ర్యాలీలో 15వేల మందితో భారీ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే నేడు తెలంగాణ భాషా దినోత్సవం స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తిని నింపిన తెలంగాణ సాంస్కృతిక సౌరభం, ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ముఖ్య నాయకులు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.




## ఎంపిడివో కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు

*కారేపల్లి, ప్రబాతవార్త, సెప్టెంబర్ 9*

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను నిర్వహించారు ఆయన చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వేలాది కవితలకు కవితా పితామహుడిగా,స్వాతంత్ర్య సమం యోదుడిగా తెలంగాణప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసారన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడివో చంద్రశేఖర్, డిటి లక్ష్మి, జడ్పిటిసి వాంకుడోతు జగన్, ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ఎంపిటిసిలు బాగం రూపానాగేశ్వరరావు, పి ఉమాశంకర్, దారావత్ అచ్చుమ్మ, జడల వసంత, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, సర్పచ్‌లు మాలోతు కిషోర్, బానోతు బన్సీలాల్, సక్రాం నాయక్,ఎం ఆదినారాయణ, బానోతు కుమార్, పద్మా మంగ్యానాయక్, కేలోతు స్వప్నకుమార , అజ్మీర అరుణ, అజ్మీర నరేష్‌నాయక్, అజ్మీర నాగేశ్వరరావు, మారు సక్రునాయక్,కురసం సత్యనారాయణ, ఆలోతు ఇందిరాజ్యోతి, బెజ్జా రాము పాల్గొన్నారు

## ఐటిఐ విద్యార్థులకు స్కిల్ డవలప్‌మెంట్ ప్రోగ్రాం

*వైరా, సెప్టెంబర్09,ప్రభాతవార్త:*

స్తానిక ప్రభుత్వ ఐటిఐ డ్రాఫ్ట్ మెన్ సివిల్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకఉ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో వృత్తిలో నైపుణ్యాలను పెంచడానికి కోర్సును జిల్లా కలెక్టర్ గౌతమ్ ప్రారంభించారు. ఈ కోర్సుకు సంబంధించి సుడా జేపివో, వైరా మున్సిపాలిటీ టౌన్ ప్లాన్ అధికారి ఇటికల భాస్కర్ తయారు చేసిన హాండ్ బుక్‌ను ఆవిష్కరించి కోర్సుని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఎన్నో అవకాశాలు ఉన్న ఈ రంగంలో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని వృత్తిలో నైపుణ్యాలను పెంచుకోవాలని విద్యార్థులను ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, జిల్లా స్కిల్ డవలప్‌మెంట్ కోఆర్డినేటర్ మీనాక్షి, ఐటిఐ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# పలు మండపాలలలో అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సత్తుపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలో గత తొమ్మిది రోజులుగా గణనాధులు పూజలందుకొని ఈ రోజు ఆయా మండపాలలోని ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌లు పాల్గొని అన్నదాన కార్యక్రమాలు చేశారు. పట్టణంలోని జవహర్ నగర్, రాజీవ్‌నగర్, ఎన్టీఆర్ నగర్, హనుమాన్ నగర్, వెంగళరావునగర్, సత్తుపల్లి రామాలయంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలలో ఏర్పాటు చేసినటువంటి మహా అన్నదాన కార్యక్రమాలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించడం జరిగింది. ఈ ఏడాది గణపతి నవరాత్రి ఉత్సవాలు మండపాలలో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భారీ సెట్టింగ్‌లతో రంగ రంగుల విద్యుత్ దీపాలు అలంకరించి గణనాధులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గణేష్‌లను దర్శించుకున్న భక్తులకు రాత్రి వేళలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి భక్తులకు కనువిందు చేశారు. రామాలయంలో వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్, గౌవర అధ్యక్షులు కొత్తూరు ఉమా మహేశ్వరరావు, కమిటీ బాధ్యులు పొలిశెట్టి శివ కుమార్, కొత్తూరు ప్రభాకర్‌రావు, గుండు ఉమా మహేశ్వరరావు, వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు అత్తులూరిపురుషోత్తమరావు మహా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# గౌరారంలో జాతీయ పోషణ మాసోత్సవాలు

**పెనుబల్లి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త ::**

పోషణ మాసం సందర్భంగా మండల పరిధిలోని గౌరారం గ్రామపంచాయితీ అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ కాక రుద్రజారాణి ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసం, పోషణ మాసం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, కల్లూరు మార్కెట్ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మహాలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత, సుబ్బమ్మ, సునీత, ఆయాలు, ఆశా వర్కర్లు, ఎఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

**మండాలపాడులో...**

జాతీయ పోషణ మాసోత్సవాలు లంకపల్లి సెక్టార్, మండాలపాడు






గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లోప పోషణ తగ్గించి, ఆరోగ్య తెలంగాణగా ముందుకు తేవాలని, మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించాలని, లోప పోషణ తగ్గించాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహార పదార్థాలు ప్రదర్శన చేసి, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి. మంగమ్మ, ఎంపిటిసి నిర్మల భారతి, డాక్టర్ బి. శాంతారాణి, పిహెచ్ఎన్. ప్రమీల, హెచ్‌వి. టి. నిర్మల, సూపర్‌వైజర్ ప్రకాష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎస్. లక్ష్మీకాంతమ్మ, టీచర్స్ స్వరూపరాణి, గోవిందమ్మ, రత్నకుమారి, శశి తదితరులు పాల్గొన్నారు.

## వరిపొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి

**తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9**

మండల పరిదిలోని పలు గ్రామాలలో వరిపొలాలను మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ సందర్శించారు దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులలో వరిలో కాండం కుళ్ల తెగులు, బాక్టీరియా ఆకు ఎండు తెగులను గమనించటం జరిగిందని అన్నారు రైతులు వీటిని నివారించటానికి సరైన చర్యలు చేపట్టాలని సూచించారు. కాండం కుళ్ల తెగులు నివారణకు హెక్సాకొంజోల -2 మీల్లీ. / లీటరుకి, లేదా వాలిడామైసిన్-2మిల్లీ /లీటరుకు, లేదా ప్రొపికొనజోల-2 మీల్లీ / లీటరుకు లేదా కార్బండిజం 1 గ్రా. / లీ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలని అన్నారు అదేవిదంగా బాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణకు ప్లాంటామైసిన్ -0.2 గ్రా / లీ లేదా అగ్రిమైసిన్-0.4 గ్రా /లీ, నీటికి కలిపి 5-7 రోజుల వ్యవధిలో రెండుసార్లు పచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇవోలు శివకుమార్, గురుమూరి , రైతులు పాల్గొన్నారు



## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు అరికట్టవచ్చు

**తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9**

మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్ధులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు ఈ సందర్బంగా అన్నారుగూడెం పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్ వై గోపి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుబ్రత పాటిస్తే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు కె పెద్ద పుల్లయ్య, ప్రధానోపాధ్యాయులు రమేష్, పంచాయతీ కార్యదర్శి వేణు, ఎఎన్‌ఎం పద్మావతి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.






## 16న సత్తుపల్లిలో తెలంగాణ రాష్ట్ర విమోచనా దినోత్సవ ర్యాలీ

**తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9**

తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించాలని సిఎం



కెసిఆర్ ఆదేశానుసారం ఈనెల 16న సత్తుపల్లిలో ర్యాలీ నిర్వహించ నున్నట్లు తల్లాడ మండలం నుండి ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు దీనిని జయప్రదం చేయడం కోసం శుక్రవారం సన్నాహాక సమావేశం నిర్వహించినట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు జాతీయ సమైక్యతను చాటేందుకే ఈ సన్నాహాక సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ఈ సమావేశంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, తాహశీల్దార్ గంటా శ్రీలత, ఎస్‌ఐ సురేష్, ఎంపివో శ్రీదేవి మాట్లాడుతూ ఈ కార్యక్రమాలలో బాగంగా 16న సత్తుపల్లి నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర విమోచన దినోత్సవ ర్యాలి జరుగుతుందని చెప్పారు ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో రైతు సమన్వయసమితి అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్‌లాల్, సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఎపిఎం శ్రీనివాస్, ఎపివో కోటయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి పిల్లల సంరక్షణకు చొరవ తీసుకుంటున్న ప్రభుత్వం

**తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9**

రాష్ట్ర ప్రభుత్వం తల్లి, పిల్లల సంరక్షణకు తీసుకుంటున్న ప్రత్యేక చొరవను ప్రజలు వినియోగించుకోవాలని అందుకు అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సూచనలను విధిగా పాటించాలని తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అన్నారు మండల పరిధిలోని మిట్టపల్లి క్లస్టర్‌లో కల్లూరు అంగన్వాడీ సిడిపిఓ కృష్ణకుమారి అధ్యక్షతన పోషణ మాసోత్సవాల కార్యక్రమం శుక్రవారం జరిగింది. అనంతరం అన్నప్రాసన, అక్షరాభ్యాసం, సామూహిక శ్రీమంతాలు తదితర కార్యక్రమాలు ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, సిడిపివో కృష్ణకుమారి కలసి ప్రారంభించారు. ఈ సందర్బంగా సిడిపివో మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు చేసారు. చంటి పిల్లలను సంరక్షించే విధానాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్‌లాల్, సూపర్వైజర్ సత్యవతి, ఎఎన్‌ఎం పద్మావతి, క్లస్టర్‌లోని 7 గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, తల్లులు, పిల్లలు, గర్భిణీలు, మహిళలు పాల్గొన్నారు



# సిఎం కేసిఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**-పాలేరు శాసనసభ్యుడు కందాళ వెల్లడి**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వదించి అండగా ఉండాలని పాలేరు శాసన సభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. శుక్రవారం కోనాయిగూడెం, బోదులబండ, మంద్రా జుపల్లి గ్రామాలలో ఆయన పర్య టించారు. బోదులబండ, మంద్రాజుపల్లి గ్రామా లలో జరిగిన సమావేశాలలో లబ్దిదారులకు ఆసరా పెన్షన్ పత్రాలను, గుర్తింపు కార్డులను ఆయన అందచేసారు. అలాగే, కోనాయిగూడెం వద్ద గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నందు నిర్వహిస్తున్న స్వచ్ఛ గురుకులం కార్యక్రమంలో ఆయనపాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి గురుకుల పాఠశాల విద్యార్థినులు,



ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. గురుకుల పాఠశాల ఆవరణలో ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా పాలేరు శాసన సభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొం డపల్లి ఎంపిపి వజ్జా రమ్య, నేల కొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, ఎంపిడివో కే.జమ లారెడ్డి, బోదులబండ, మంద్రాజుపలి గ్రామాల సర్పంచ్‌లు అనగాని అనిత, నెల్లూరి అనురాధ, నేలకొండపల్లి, బోదులబండ ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, కట్టెకోల సుధాకర్, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల టి ఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, అనగాని నర్సింహరావు, నంబూరి సత్యనారాయణ, వంగవేటి నాగేశ్వ రరావు, గొలుసు రవి, కొండా కనకప్రసాదు పాల్గొన్నారు.

## కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

*ముదిగొండ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :*



ముదిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు పసుపులేటి దుర్గ, వైస్ఎంపీపీ మంకెన దామోదర్, ముదిగొండ గ్రామపంచాయితీ సరనపంచ్ మందరపు లక్ష్మీ, ఎంపీడీవో డి శ్రీనివాసరావు, ఎంపీవో పి సూర్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పివైఎల్, పివోడబ్ల్యూ ఆధ్వర్యంలో ధర్నా ఆందోళన

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*



నేలకొండపల్లిలోని ప్రభుత్వ హస్పిటల్ నందు నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పివైఎల్, పివోడబ్ల్యూ నాయకులు శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ ముందు ధర్నా ఆంధోళన చేసారు. తొలుత ప్రభుత్వ హస్పిటల్‌లో నెలకొన్న సమస్యల పై పివైఎల్, పివోడబ్ల్యూ నాయకులు సర్వే చేసారు. హస్పిటల్‌లో నెలకొన్న సమస్యలను సిహెచ్‌సి వైద్యాధికారి డాకర్టర్ కే.రాజేష్‌ను వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హస్పిటల్ ముందు వారు ఆంధోళన చేసారు. ఈ కార్యక్రమంలో పివోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పివైఎల్ జిల్లా కార్యదర్శి ఎన్‌వి రాకేష్ , పాలేరు డివిజన్ అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు, పిడిఎస్‌యు పాలేరు డివిజన్ కార్యదర్శి వి.సతీష్, నాయకులు కిరణ్, జాఘువా, చిర్ర బిక్షం తదితరులు

## బాల్య వివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**తహాశీల్దార్ డి పుల్లయ్య**

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :*





సమాజంలో నేటికి ఎకనకడో ఒకచోట బాల్య వివాహాలు నిర్వహి సునతన్నారు. బాలనయ వివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని తహా శీల్దార్ డి పుల్లయ్య అన్నారు. మండల కేంద్రంలోన ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన బాల్యవివాహాల పరిరక్షణ సమావేశంలో ఆయన మాట్లాడతూ.... బాల్య వివాహాల నిషేద చట్టం ప్రకారం 18 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు, 21 సంవత్సరాల లోపు మగ పిల్లలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఇట్టి వివాహాలు చేసిన చెల్లవని, ఇట్టి వివాహాన్ని ప్రోత్సహించినా, సహకరించిన వారికి 2సంవత్సరాలు కఠిన కారాగారా శిక్షతోపాటు రూ. లక్ష జరిమానా విధించబడుతుందని ఆయన అన్నారు. బాల్య వివాహాలు నిర్వహించడానికి ప్రభుత్వం అధికారులను నియమించిందని జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ రెవిన్యూ డీవిజన్‌లో ఆర్డీవో ఐసీడీఎస్ సీడీపీలోలు మండల స్థాయిలో తహాశీల్దార్‌లు గ్రామ స్థాయిలో పంచాయితీ కార్యదర్శులు ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు బాల్య వివాహాల నిరోధక అధికారులుగా ఉంటారని అన్నారు. బాల్య వివాహం అరికట్టేందుకు గ్రామస్థాయిలో కమిటీని ఏర్పాటు చేయాలని, ఈ కమిటీకి అద్యక్షులుగా గ్రామ సర్పంచ్ సభ్యులుగా పంచాయితీ సెక్రటరీ వీఆర్ఏలో హెడ్మాస్టర్ గ్రామ స్వయం సహాయక సంఘాలు నిర్వహించే వీవోఏలు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్‌నాయక్, జడ్పీటీసీ బెల్లం శ్రీను, ఎంపీడీవో జయరాం, ఎసైనస వరాల శ్రీనివాస్, ఎంఈవో రామాచారి, సీడీపీవో బాలత్రిపురసుందరి, ఎంపీవో రాజేశ్వరి, ఎంపీవో అలివేలు మంగ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వన్ పీవికే శాస్త్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుక ప్రజాకవి కాళోజీ

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్**

**డాక్టర్ పరంజ్యోతి వెల్లడి**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*

ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి కలంతో కల్పి గళాన్ని గట్టిగా వినిపించిన ప్రజల గొంతుక మహకవి, ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని నేలకొండపల్లి ప్రభుత్వ



డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో కాళోజీ నారాయణరావు ఎంతో కీలకపాత్ర పోషించారని ఆమె కొనియాడారు. తెలంగాణ భాషా దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు స్వర్గీయ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటంకు ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అధిపతి ఆర్.కోటమ్మ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎంపీపీ అధికారుల మాట వినని పంచాయితీ కార్యదర్శులు

**ప్రతి సమావేశానికి కార్యదర్శులు గైర్హాజర్**

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సన్నాయిక సమావేశానికి ప్రతి ప్రజాప్రతినిధి పంచాయితీ కార్యదర్శులు హాజరు కావాలని సూచించిన మండల పరిధిలోని 40మంది కార్యదర్శులు ఉండగా దానిలో కనీసం 20 మంది కార్యదర్శులు హాజరు కాకపోవటం గమనార్హం. ఉన్నతాధికారులు నిర్వహిస్తున్న ప్రతి సమావేశానికి పంచాయితీ కార్యదర్శులు గైర్హాజర్ అవుతున్నారు. మండల కేంద్రంలో సమావేశానికి కార్యదర్శులు హాజరు కాకపోతే గ్రామ పంచాయితీలకి ఎప్పుడు వెలుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారుల ప్రజా ప్రతినిధుల మాట వినకుండా గ్రామ పంచాయితీ కార్యాలయానికి సమయపాలన లేకుండా వస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయితీల అభివృద్ధికి రూ. కోట్లు ఖర్చుచేస్తుంటే పంచాయితీల కార్యదర్శులు ఇష్టానుసారం విధుల్లోకి రావటం వల్ల గ్రామ పంచాయితీ అభివృద్ధి కుంటుపడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,పంచాయితీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు, వివిధపార్టీ నాయకులు కోరుతున్నారు. సమావేశానికి హాజరుకాని కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జయరాంకు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఎంపీపీ బోడ మంగిలాల్ నాయక్ ఆదేశాలు ఇచ్చారు.

## ఘనంగా తెలంగాణ వజ్రోత్సవ వేడుకలు నిర్వహించాలి

**ఎంపీడీవో మంగీలాల్ నాయక్**

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :*



తెలంగాన ప్రభుత్వం ఈ నెల 17న నిర్వహించనున్న వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన జాతీయ సమైక్య సన్నాక సమావేశంలో మండల అద్యక్షుడు బోడ మంగిలాల్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు ఈ నెల 16 నుండి 18వరకు నిర్వహించనున్న జాతీయ సమైకనయ దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలని కోరారు. దీనిలో భాగంగా ఈ నెల 16వ తేదీన నియోజకవర్గంలో భారీ ర్యాలీ ఉన్నందున ప్రతి గ్రామం నుండి ప్రజలను తరలించాలని, ఈ నెల 17న హైదరాబాద్ నగరంలో జరిగే సమావేశానికి ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని, ఈ నెల 18న జిల్లా కేంద్రంలో నిర్వహించిన వజ్రోతనసవ వేడుకల్లో స్వాతంత్ర ఉద్యమంలో తెలంగాణ పోరాటంలో పాల్గొన్న వారిని పాల్గొనే విధంగా అధికారులు చూడాలని సంబంధిత అధికారులకు సూచనలివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బెల్లం శ్రీనివాసరావు, తహాశీల్దార్ పుల్లయ్య, ఎంపీడీవో జయరాం, ఎస్సై వరాల శ్రీనివాసరావు, ఎంఈవో రామాచారి, ఏపీఎం అలివేలుమంగ, ఎంపీడీవో రాజేశ్వరి, సర్పంచులు, పంచాయితీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధుతో నవకాంతులు

## మణుగూరులో దళితబంధు యూనిట్లను ప్రారంభించిన ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్09: అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం దళిత కుటుంబాల్లో నవ కాంతులు నింపుతుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండలంలో బోయిళ్ల రాజు, కోదాది శివకేశవులకు దళితబంధు



పథకం ద్వారా మంజూరైన యూనిట్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి దళిత కుటుంబంలో వెలుగులు నింపాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళిత కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు. ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం లేదన్నారు. పినపాక నియోజకవర్గంలోని ప్రతి ఒక్క దళిత కుటుంబానికి విడతలవారీగా ఈ పథకం ద్వారా యూనిట్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా మంజూరైన రూ.10లక్షల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, జావీద్ పాషా, సృజన్, రవి, రాజ్‌కుమార్, రమేష్, రమణయ్య, రమ, మండల, పట్టణ టీఆర్ఎస్‌పార్టీ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధి 'పువ్వాడ'తోనే జరిగింది

## - మంత్రి పువ్వాడను కలిసిన బీమా శ్రీధర్

కొత్తగూడెం, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త): ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తోనే సాధ్యమవుతుందని, ఆయన హయాంలోనే రెండు జిల్లాలు మరింతగా అభివృద్ధి చెందుతున్నాయని టీఆర్ఎస్ జిల్లా నాయకుడు బీమా శ్రీధర్ అన్నారు. రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తై నాల్గవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన





సందర్భంగా జరిగిన ప్రత్యేక అభినందన కార్యక్రమలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల టీఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్లి మంత్రికి శుభాకాంక్షలు తెలిపి శాలువ కప్పి సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించారు. స్వీట్లు పంచిపెట్టారు. కేక్ కట్ చేయించి ఆయన తినిపించారు. జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని, నూతనంగా ఏర్పడిన జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కూడా మంత్రి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ రావి రాంబాబు, లక్ష్మీదేవిపల్లిమండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బలరాం నాయక్‌లు పాల్గొన్నారు.

# నేడే గణేష్ నిమజ్జనం

## గంగమ్మ ఒడికి చేరనున్న గణనాథులు

## గాంధీచౌక్ నుంచి శోభాయాత్ర ప్రారంభం

## శోభాయాత్రకు హాజరుకానున్న మంత్రి, జిల్లా కలెక్టర్, సి.పి.

## గణేష్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

## రికార్డ్ స్థాయిలో మట్టి గణనాథుల ఏర్పాటు

ఖమ్మంకల్చరల్ సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త) ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నేడు గణేష్ నిమజ్జనం జరగనుంది. నేటి శనివారం ఉదయం నుంచే గణనాథులు నిమజ్జనానికి శోభాయాత్రగా బయలుదేరనున్నాయి. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటుచేశారు. ఖమ్మం మున్నేరు వద్ద ఈసారి 12 భారీ క్రేన్‌లను ఏర్పాటు చేయగా ప్రకాష్‌నగర్, మున్నేరు వద్ద మరో మూడు క్రేన్లను అధికారులు ఏర్పాటు చేశారు. నాయుడుపేట మున్నేరు వద్ద కూడా గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. గతానికి భిన్నంగా ఈ సంవత్సరం భారీగా మట్టి గణనాథులను ఏర్పాటు చేశారు. గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఖమ్మం గాంధీచౌక్‌లో శోభాయాత్రకు కావాల్సిన ఏర్పాట్లను చేపట్టారు. ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలు వివిధ మార్గాల నుంచి మధ్యాహ్నం రెండు గంటలకల్లా గాంధీచౌక్ చేరుకునేలా రూట్‌మ్యాప్‌ను ఉత్సవ కమిటీ సిద్ధం చేసింది.



మున్నేటి వద్ద ఎప్పటి మాదిరిగానే గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. పోలీస్ యంత్రాంగం, నగరపాలక సంస్థ సంయుక్తంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. నిమజ్జనం జరిగే ప్రదేశంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గణేష్ నిమజ్జన మహోత్సవం తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశాలు ఉన్నాయి. నవరాత్రులు గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్న భక్తులు తమ ఇష్టదైవమైన గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చుతున్న వేళ కనులారా చూసేందుకు శోభాయాత్ర వెంట తరలివచ్చి డ్యాన్సులు, కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ హంగామా చేయనున్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు సౌకర్యాన్ని కల్పించారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, పలువురు ప్రజాప్రతినిధులు, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. మున్నేటి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేశారు.

## పరిపాలనకు కలెక్టరేట్

# సిబ్బంది మూలస్తంభాలు

పాల్వంచ, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):



పరిపాలనకు కలెక్టరేట్ సిబ్బంది మూలస్తంభాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పోరేట్ స్థాయి సౌకర్యాలతో కలెక్టరేట్ కొద్ది రోజుల్లోనే ప్రారంభోత్సవం కానుందని అన్నారు. నూతన కలెక్టరేట్‌లో విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యా, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల పర్యవేక్షకులు అనంత రామకృష్ణ, శారద, శర్మ, రాజేంద్ర ప్రసాద్, హైందవి, ఎన్నికల పర్యవేక్షకులు ఎంఏ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# శిశుగృహకు చేరిన చిన్నారి

సుజాతనగర్, సెప్టెంబర్ 9 - (ప్రభాతవార్త):



అంగట్లో సరుకులా అమ్మిన చిన్నారిని శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఐసీడీఎస్ అధికారులు కన్నతల్లికి అప్పజెప్పారు. అనంతరం వారిని సీడబ్ల్యూసీ కేంద్రానికి తరలించి తల్లిదండ్రులతో పాటు పాపను తీసుకున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. కన్న తండ్రి బానోత్ లచ్చా పసికందును తీసుకునేందుకు నిరాకరించడంతో చిన్నారిని భద్రాచలంలోని శిశుకేంద్రానికి తరలించారు. మండలంలోని కోయగూడెం పంచాయతీకి చెందిన బానోత్ లచ్చ, అనురాధ దంపతుల 40 రోజుల చిన్నారిని సింగభూపాలెంకు చెందిన సంతానం లేని దంపతులకు విక్రయించగా గురువారం ఐసీడీఎస్, పోలీస్ అధికారులు విచారణ చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం చిన్నారిని తీసుకొచ్చి అప్పగించాలని ఆదేశించడంతో పోలీసులు, ఐసీడీఎస్ సమక్షంలో తల్లికి బిడ్డను అప్పగించారు. తనకు పోషించే స్తోమత లేదని తండ్రి చెప్పడంతో సదరు చిన్నారిని శిశుగృహకు తరలించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో లెనీనా, సూపర్‌వైజర్ రమాదేవి, ఐసీపీఎస్ శేషు, ఎస్సై తిరుపతి, అంగన్‌వాడీలు జ్యోతి, కళావతిలు పాల్గొన్నారు.

## సత్యనారాయణపురం

# పీహెచ్‌సీని సందర్శించిన కేంద్ర బృందం

చర్ల, (ప్రభాతవార్త :



సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గత రెండు రోజులుగా కేంద్రవైద్య బృందం (నేషనల్ క్వాలిటీ అసురెన్స్ స్టాండర్డ్స్) (ఎన్‌క్యూఏఎస్ టీం) డా.భూపేష్ నాగరాజన్, డా.రీటా ఆరోరా సందర్శించి ఈ వైద్యశాలలో రోగులకు అందుతున్న సేవలు జాతీయ ప్రమాణాలకు అనువుగా ఉన్నాయా అని అన్ని విభాగాలను పరిశీలించారు. అనంతరం దానువాయిపేట ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. మెరుగైన సేవల కొరకు కొన్ని సూచనలు చేశారు. వారు కేంద్ర వైద్యశాఖకు ఇచ్చేనివేదిక, సిఫార్సుల మేరకు సత్యనారాయణపురం ఆసుపత్రికి జాతీయ ప్రమాణాల గుర్తింపు సర్టిఫికేట్ జారీ చేయబడుతుందని, సర్టిఫికేట్ ఎన్నిక అయితే సౌకర్యాలు మరింత మెరుగు పరుచుటకు అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా.దయానందస్వామి నేతృత్వంలో జరిగింది. జిల్లాలోని అన్ని విభాగాల ప్రోగ్రాం అధికారులు, జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖాధికారి డా.రాజ్‌కుమార్ , డా.చేతన్, డా.బాలాజీ, క్వాలిటీ మేనేజర్ సాగర్, జిల్లా క్వాలిటీ బృందం, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.